Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక


MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 139, పేజీలు - 08

గురువారం, ఆగష్టు 10, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

### శంషాబాద్ ఎయిర్‌పోర్టులో

## హైఅలర్ట్

**- సందర్శకులకు నో ఎంట్రీ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆగస్టు 15ను పురస్కరించుకొని శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. ఈ నెల 20 వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని ప్రకటించిన అధికారులు ప్రయాణికులు, సందర్శకులకు కీలక సూచనలు చేశారు. ఆగస్టు 20 వరకు విమానాశ్రయంలోకి సందర్శకులు ఎవరికీ ఎంట్రీ లేదని ప్రకటించారు. అన్ని రకాల పాసులను ఆగస్టు 16 వరకు రద్దు చేస్తున్నట్టు తెలిపారు. శంషాబాద్ విమానాశ్రయంలోని ప్రధాన రహదారిలో సీఐఎస్ఎఫ్, రక్ష, పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎయిర్‌పోర్టులోని పార్కింగ్, డిపార్చర్, అరైవెల్‌లో సీఐఎస్ఎఫ్ పోలీసులు డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్నారు. అయితే విదేశాలకు వెళ్తున్న ప్రయాణికులకు వీడ్కోలు తెలపడానికి ఒకరు లేదా ఇద్దరు మాత్రమే రావాలని అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు ఈ మధ్య రద్దీ బాగా పెరిగిందని శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి

6లో ▶



# లక్ష్యం ఢిల్లీ పీఠమే

## - ప్లాన్ మాత్రం వేరే

- మహారాష్ట్రలో గెలిస్తే కేసీఆర్ ప్రధాని అవుతారా.?
- కేసీఆర్ దగ్గర మాస్టర్ ప్లాన్ ఉందా.?
- ప్రత్యేకంగా ఒక రాష్ట్రంపై దృష్టి సారించడానికి అదే కారణమా.?
- బీఆర్ఎస్ చీఫ్ గాలిలో మేడలు కడుతున్నారా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీలో వచ్చేది మన ప్రభుత్వమే దేశమంతా రైతు బంధు అమలు చేస్తాం అని కేసీఆర్ ఎంతో కాన్ఫిడెంట్‌గా ప్రకటించిన సందర్భాలు చాలా ఉన్నాయి. అసలు కాంగ్రెస్, బీజేపీ దేశాన్ని సుదీర్ఘ కాలంగా పరిపాలించి నాశనం పట్టించాయని భారత రాష్ట్ర సమితి దేశాన్ని అమెరికా కన్నా ఎక్కువ అభివృద్ధి చేస్తుందని చెబుతూ వస్తున్నారు. అందుకే టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మర్చారు. కానీ కేసీఆర్ మాత్రం మహారాష్ట్రలో పార్టీ విస్తరణకే సమయం కేటాయిస్తున్నారు. కనీసం మరో పొరుగు రాష్ట్రం ఏపీ వైపు కూడా చూడటం లేదు. మరి ఢిల్లీ పీఠం ఎలా దక్కించుకుంటారన్నదానిపై అనేక సందేహాలు ఉన్నాయి. ఆయన పార్టీని ట్రోల్ చేస్తున్న వారు కూడా ఉన్నారు.కానీ కేసీఆర్ రాజకీయ వ్యూహాలను అంచనా వేయడం కష్టం. ఆయన ప్లాన్ చూస్తే అదే నిపించక మానదు.

**దేశమంతా పార్టీని విస్తరించడానికి సమయం లేదు కాబట్టి ప్లాన్ బీ అమలు**

కేసీఆర్ జాతీయ పార్టీ ప్రకటించిన తర్వాత దేశం మొత్తం విస్తరించాలనుకున్నారు. రైతు సమస్యలపై ప్రధానంగా రైతుల్ని రాజకీయ నేతల్ని చేద్దామనుకున్నారు. దానికి సంబంధించిన కసరత్తు కూడా పూర్తి చేశారు. కానీ ముందుగానే తెలంగాణ ఎన్నికలు ఉండటంతో ముందు ఆ ఎన్నికలపై దృష్టి పెట్టాల్సి వచ్చింది. దీంతో ఒక్క మహారాష్ట్రపైనే దృష్టి పెట్టి లక్ష్యం సాధించాలని నిర్ణయించుకున్నారు. తన వ్యూహాన్ని కేసీఆర్ సోమవారం మహారాష్ట్ర నుంచి వచ్చి చేరిన నేతలను ఉద్దేశించి

6లో ▶

### అందుకే శరద్ పవార్

## ప్రధాని కాలేదు

**- మోడీ సంచలన వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధినేత శరద్ పవార్‌కు కాంగ్రెస్ రాజవంశ రాజకీయాల కారణంగా ప్రధాని అయ్యే అవకాశం రాలేదని ప్రధాని నరేంద్ర మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర, రాజస్థాన్ కు చెందిన నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డిఎ) ఎంపిలతో జరిగిన సమావేశంలోప్రధాని మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ కాంగ్రెస్ పై విమర్శాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ బంధుప్రీతి కారణంగా

6లో ▶

## కేటీఆర్ ఆన్ ఫైర్

- విపక్ష పార్టీల నేతలపై మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీల బాసులు ఢిల్లీలో ఉంటారని కామెంట్
- ఏం చేయాలన్నా ఢిల్లీకి వెళ్లాల్సిందేనని సెటైర్లు



**నిజామాబాద్ (ప్రశ్న న్యూస్)** విపక్ష పార్టీ నేతలపై మంత్రి కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ జిల్లాలో ఐటీ టవర్‌తో పాటు న్యాక్ బిల్డింగ్‌ను ప్రారంభించిన తర్వాత ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ గల్లీలో బాసులు ఉంటే కాంగ్రెస్, బీజేపీ వాళ్లకు మాత్రం బాసులు ఢిల్లీలో ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. చివరిని అది పోయాలన్నా (మూత్రం) కూడా ఢిల్లీకే పోవాలే అంటూ కాంగ్రెస్, బీజేపీ పార్టీల నేతలను ఉద్దేశించి కేటీఆర్ ఘాటు విమర్శలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నేతలంతా నిలబడాలన్నా, కూర్చోవాలన్నా ఢిల్లీకే పోవాలన్నారు. ఎన్నికల్లో ఒక్క హామీ ఇవ్వాలన్నా ఇచ్చినా దాన్ని అమలు చేయాలన్నా మళ్లీ ఢిల్లీకే పోవాలంటూ

6లో ▶

## మరోసారి చెబుతున్నా, ఎవరూ మిస్ కాకూడదు

**- సీఎం జగన్ ఆదేశాలు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ప్రతి అడుగులోనూ మానవత్వమే ప్రదర్శించామని ముఖ్యమంత్రి జగన్ చెప్పారు. ఎవరికి ఏ సమస్య ఉన్నా కూడా ఎవరూ మిస్ కాకూడదని స్పష్టం చేసారు. నష్టం జరిగే పరిస్థితి ఏ ఒక్కరికీ ఉండకూడదని తపన, తాపత్రయం ప్రభుత్వ ప్రతి అడుగులోనూ కనిపిస్తోందంటూ సీఎం జగన్ పేర్కొన్నారు. వధువుల తల్లుల బ్యాంక్ ఖాతాల్లో వైయస్ఆర్ కల్యాణమస్తు, షాదీ తోఫా సాయం జమ చేశారు. ఆడపిల్లల కోసం వారి తల్లిదండ్రులకు తోడుగా నిలబడుతూ ఈ పథకాలు తెచ్చామని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ త్రైమాసికానికి సంబంధించి వివాహం చేసుకున్న అర్హులైన 18,883 జంటలకు రూ.141.60 కోట్లను సీఎం వైయస్ జగన్ విడుదల చేశారు. ఆడపిల్లలు గొప్పగా చదివేలా వారి చదువులను ప్రోత్సహిస్తూ ఆ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచే మంచి కార్యక్రమంగా పేర్కొన్నారు. పిల్లలు బాగా చదవాలని, ప్రతి ఒక్కరూ డిగ్రీ వరకు వెళ్లే పరిస్థితికి రావాలనే తలంపుతో

6లో ▶

## నా హత్యకు ప్లాన్ చేశారు

**- సీబీఐతో విచారణ చేయాలి**

- పోలీసుల కేసుపై స్పందించిన బాబు
- తనపైనే హత్యాయత్నం చేశారని ఆరోపణ
- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులా? అంటూ విమర్శలు

6లో ▶



## విభజించి పాలిస్తున్నారు..

**- బీజేపీ అంటే బ్రిటీష్ జనతా పార్టీ**

**- అవిశ్వాసంపై చర్చ సందర్భంగా రేవంత్**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. లోక్‌సభలో కేంద్రంపై అవిశ్వాసంపై చర్చ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆదివాసీల పట్ల, గిరిజనుల పట్ల ప్రధాని మోదీకి ఉన్న చులకన భావంతోనే ఈ సభలోకి రాలేదని విమర్శించారు. బీజేపీ విభజించు పాలించు సిద్ధాంతాన్ని పాటిస్తుందని మండిపడ్డారు. ప్రధాని మోదీ మీద, మంత్రి మండలి మీద దేశ ప్రజలకు విశ్వాసం పోయిందని అన్నారు. బీజేపీ అంటే బ్రిటీష్ జనతా పార్టీ అని విమర్శించారు. “అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఈ దేశంలోని ఆదివాసీల మీద గౌరవంతో మణిపూర్‌లో జరిగిన హింసపై వారికి సభలోకి

6లో ▶

### తెలంగాణలో 3 కోట్లకు

## చేరిన ఓటర్లు

**- 71 శాతం మహిళలు, యువత**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా ఎన్నికల హడావుడి మొదలవుతుంది. ఇప్పటికే తెలంగాణలో రాజకీయ పార్టీలు తమ కసరత్తులు మొదలు పెట్టేశాయి. ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. తెలంగాణలో గత 9 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ని ఈసారి ఎలాగైనా కిందకి దించాలని మిగిలిన కాంగ్రెస్, బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఓవైపు ఎన్నికల కసరత్తు జరుగుతుంటే, మరోవైపు కీలకమైన ఓటర్ల నమోదు వేగం పుంజుకోనుంది. తెలంగాణలో ఓట్ల సంఖ్య పెరిగింది. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3 కోట్లకు చేరింది. గత ఐదేళ్ల కాలంలో దాదాపు ఇరవై లక్షల మంది ఓటర్లు పెరిగారు. 2018 సాధారణ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో మొత్తం 2.8 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అయితే జనవరి 2023 నాటికి ఓటర్లు 2.99 కోట్లకు చేరుకున్నారని ఎన్నికల సంఘం తెలిపింది. తాజాగా మహిళ ఓటర్లు, యువ ఓటర్లు గణనీయంగా పెరిగారు. మొత్తం ఓటర్లలో 71 శాతం అంటే దాదాపుగా 2.12 కోట్ల మంది మహిళలు, యువత ఉన్నారు. ప్రస్తుత ఓటరు జాబితా ప్రకారం 2.78 లక్షల ఓటర్లు 18, 19 ఏళ్ల వారు ఉన్నారు. ఈ ఏడాది జనవరిలో 6.84 లక్షల మందిని కొత్త ఓటర్లు చేరగా, పాత ఓటర్లలో 2.72 లక్షల మందిని ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్లు ఈసీ పేర్కొంది.

6లో ▶

### జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌లో

## వర్గ విభేదాలు


- జూబ్లీహిల్స్ నుంచి ఈసారి బరిలో అజారుద్దీన్
- రహమత్‌నగర్ సమావేశంలో అజారుద్దీన్ కీలక వ్యాఖ్యలు
- అజారుద్దీన్ ను అడ్డుకున్న విష్ణువర్ధన్ అనుచరులు

6లో ▶



## విశాఖ వారాహి యాత్రకు పలు ఆంక్షలు

**పవన్‌ను అభివాదాలు కూడా చేయవద్దన్న పోలీసులు**



అమరావతి (ప్రశ్న న్యూస్) శాఖలో జనసేన వారాహి యాత్రపై పోలసులు పలు రకాల ఆంక్షలు పెట్టారు. నేటి నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేపడుతున్నారు. ఈ సందర్భంగా పోలీసులు పలురకాల ఆంక్షలతో అనుమతి ఇచ్చారు. పలు నిబంధనలు విధించారు. కొన్ని షరుతలతో విశాఖలో యాత్రకు అనుమతులు జారీ చేశారు. ఎలాంటి ర్యాలీలు నిర్వహించకూడదని, ఎయిర్‌పోర్ట్ నుంచి ర్యాలీగా రావొద్దని కండీషన్ విధించారు. ఇక వాహనం పైనుంచి అభిమానులకు అభివాదాలు చేయవద్దని షరతు పెట్టారు. జగదాంబ జంక్షన్‌లో బహిరంగ సభకు పోలీసులు అనుమతి మంజూరు చేశారు. భవనాలపైకి కార్యకర్తలు, అభిమానులు ఎక్కకుండా చూసే బాధ్యత జనసేనదేనని, ఉల్లంఘటనలు జరిగితే అనుమతి తీసుకున్నవారిదే బాధ్యత అని పోలీసులు స్పష్టం చేశారు. పోలీసులు విధించిన ఆంక్షలపై జనసేనికులు మండిపడుతున్నారు. పోలీసుల షరతులపై జనసేన పార్టీ ట్విట్టర్‌లో స్పందించింది. ర్యాలీలో లేదా సభా వేదిక వద్ద క్రేన్లతో గజమాలలు వేయడం లాంటివి చేయవద్దని, భద్రతకు సహకరించాలని కోరింది. వ్యక్తిగత భద్రతాపరమైన నిబంధనలను జనసేనికులు పాటించాలని జనసేన ప్రకటన విడుదల చేసింది. క్రేన్లతో భారీ దండలు, గజమాలలు లాంటివి వేయవద్దని సూచించింది. యాత్ర మార్గంలో క్రేన్లు,

6లో ▶

## విలాసవంతమైన ఇళ్లు కొనుగోలులో హైదరాబాద్ టాప్

**- ఐదేళ్లలోనే భారీగా పెరిగిన అమ్మకాలు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ లో ఇళ్ల ధరలు భారీగా పెరిగిపోయాయి. కరోనా అనంతరం ప్రజలంతా విలాసవంతమైన ఇళ్లు కొనుక్కునేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇళ్ల, ఫ్లాట్ల ధరల పెరుగుదల దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే.. హైదరాబాద్ లో అధికంగా ఉంది. మధ్యశ్రేణి, ప్రీమియం విభాగాల్లో ఇళ్ల ధరల పెరుగుదల 23 శాతంగా ఉండగా.. విలాసవంతమైన గృహాల సగటు ధరలు (1.5 కోట్లకుపైగా సెగ్మెంట్) 42% శాతం పెరిగాయని తెలుస్తోంది. దేశంలోని 7 ప్రధాన నగరాల్లో రూ.1.5 కోట్లకు మించి ధర ఉన్న విలాసవంతమైన ఇళ్ల ధరలు గత ఐదేళ్లలో సగటున 24

6లో ▶



# మరియాతండాలో ఘనంగా తీజ్ పండుగ



**ధర్పల్లి(ప్రశ్నన్యూస్)** నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల్ దమ్మన్నపేట గ్రామం మరియాతండాలో తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్న గిరి పుత్రులు ప్రతి సంవత్సరం జరుపుకునే లాగానే తొమ్మిది రోజులుగా పెళ్లి కానీ ఆడపడుచులు గోధుమలు విత్తనాలు వేసి ప్రతిరోజు వాటికి నీళ్లు పోస్తూ ఉపవాస దీక్షతో ప్రతిరోజు వాటికి పూజిస్తా ఉంటారు ఆ విత్తనాలు సరైన టైంలో మంచి మొలకలు వస్తే పెళ్లి కాని ఆడపిల్లలు మంచి భర్త దొరుకుతాడని వారి ఆలోచన ప్రతి ఒక్కరూ నిష్టతో కొత్త బట్టలు వేసుకుని దేవుని పూజలు నిర్వహిస్తూ సాయంత్రం గుడిలో ప్రతి ఒక్కరికి దేవుని ప్రసాదంగా సులోయి సిరా ఇలా అందరికీ పంచుకొని తండాలోని అందరూ అన్నదమ్ములు అక్కచెల్లెలు గా పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ అరికెల నర్సారెడ్డి, తాండ నాయక్ తారాచంద్ నాయక్, కార్బరి సేవాలాల్ నాయక్, మరియాతండా నాయక్ వసంత్, కారు వారి గణేష్, ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన బాల్రాజ్, అధికార ప్రతినిధి చెలిమేల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో ప్రజా రవాణా వ్యవస్థ అధ్వానం

- వర్షం పడితే రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులు
- నార్నే ఎస్టేట్స్ నుండి పాపిరెడ్డి కాలనీ లింక్ రోడ్ త్వరితగతిన పూర్తి చేయాలి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ, హుడా కాలనీలో వర్షం పడినప్పుడల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికుల విజ్ఞప్తి మేరకు బీజేపీ శ్రేణులు, స్థానిక కాలనీ వాసులతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ బుధవారం సమస్యలపై పర్యటించారు. వర్షం కురిసిన ప్రతిసారీ రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉందని, లింక్ రోడ్ పూర్తి చేస్తే ఎంతో మేలు చేకూరుతుందని రవికుమార్ యాదవ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. వర్షం పడిన ప్రతిసారీ పాపిరెడ్డి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నార్నే ఎస్టేట్స్ నుండి వచ్చే లింక్ ను త్వరితగతిన పూర్తి చేసినట్లైతే కాలనీ వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి లింక్ రోడ్ పూర్తి చేయిస్తానన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ప్రజల కోసం పనిచేయాలనీ హితవు పలికారు, గత పది సంవత్సరాల క్రితం మాజీ శాసనసభ సభ్యులు బిక్షపతి యాదవ్ నిర్మించిన రోడ్లు, అభివృద్ధి పనులను తప్ప బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లేష్, రమేష్, శ్రీనివాస్, రమణ, నర్సింగ్ యాదవ్, కోటి, సత్య కుమార్, శ్రీనివాస్ యాదవ్, శ్రీకాంత్, విజయలక్ష్మి, సుశీల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 63వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రఘునాథ్ యాదవ్




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లో యువజన కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్టీ థెరిస్సా హాస్పిటల్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం క్విట్ ఇండియా ప్రాధాన్యతను గురించి అయన మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమం, బ్రిటిషు పాలనను అంతం చేయాలని డిమాండ్ చేస్తూ, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో 1942 ఆగస్టు 8న మహాత్మా గాంధీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బాంబే సమావేశంలో తీర్మానించిన నినాదం. తదుపరి భారత స్వాతంత్రం ఉద్యమంతో సఫలీకృతం అన్నారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిదిగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మారబోయిన రఘునాథ్ యాదవ్ హాజరై రక్తదాతలను ఉద్దేశించి మాట్లాడారు. సమయానికి రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. ఇలాంటి రక్తదాన శిబిరాలతో కొందరినైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దుర్గేష్, నాయకులు సౌందర్య రాజన్, మహిపాల్ యాదవ్, చౌదరి, రాజేందర్ రెడ్డి, ముషరాఫ్, కిషోర్, రాజు, కార్తీక్ సామ్యూల్, భారత్ యాదవ్, కిరణ్ రెడ్డీ, సూర్య రాథోడ్, రాజేష్ యాదవ్, హమీద్ తదితరులు ఉన్నారు.

# బల్కంపేట్ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ ఆలయంలో కొత్త ఈవో గా నాగరాజు



**సనత్‌నగర్ (ప్రశ్న న్యూస్)** శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం, బల్కంపేట, ఆలయ కార్యనిర్వహణ అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కుంట నాగరాజు నుఆలయ వేద పండితులతో పాటు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేసిన మాజీ ధర్మకర్త మండలి సభ్యులు, అమీర్ పేట్ డివిజన్ అధ్యక్షులు ఎం. హనుమంతరావు, మరియు ఆలయ చైర్మన్ కొత్తపల్లి సాయిబాబా గౌడ్, అశోక్ యాదవ్, బూర్గుల ఉమానాద్ గౌడ్, వనం శ్రీనివాస్ శాలువా కప్పి సన్మానించారు.

# ఘనంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన వేడుకలు

- పాల్గొన్న స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ రాగం సుజాత యాదవ్
- గులాబీ మొక్కను ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అరికెపూడి గాంధి



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** హుడా ట్రేడ్ సెంటర్ లోని రామాలయంలో జన్మదిన సందర్భంగా వేద పండితులచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భగవంతుని ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన సందర్భంగా వార్డు కార్యాలయంలో టీమ్ ఆర్.ఎన్.వై ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై రక్తదానం చేశారు. అనంతరం వార్డు కార్యాలయం ఎదురుగా ఉన్న ఆవరణలో జన్మదిన సందర్భంగా అలంకరించిన సభ ప్రాంగణంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ బర్త్డే అంగరంగ వైభోగంగా చేశారు. డిజె సౌండ్స్, బ్యాండ్ మేళాల నడుమ రోడ్లపై డ్యాన్సులు చేశారు. తమ అభిమాన నాయకుడి బర్త్డే సందర్భంగా ప్రధాన కూడళ్లలో భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. వేదికపై చేరుకున్న రాగం నాగేందర్ యాదవ్ ని పలువురు రాజకీయ ప్రముఖులు సన్మానించారు. అప్పటికే భారీ ఎత్తున ఏర్పాటుచేసిన బర్త్డే కేక్ ను కార్పొరేటర్ కట్ చేశారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ రాగం సుజాత యాదవ్ గార్ల సొంత ఖర్చుతో నిర్మించినటువంటి ఎంపీపీస్ సురభి కాలనీ పాఠశాల విద్యార్థి విద్యార్థినిలు విచ్చేసి గులాబీ మొక్కలను కార్పొరేటర్ గారికి ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు అరేకపూడి గాంధీ గారు, తదితర డివిజన్ల కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, ప్రముఖులు, శేరిలింగంపల్లి నియజకవర్గం, రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసి కార్పొరేటర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మధ్యాహ్న విందులో పాల్గొన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అభిమానులు మాట్లాడుతూ "ప్రతి ఒక్కరం రక్తదానం చేద్దాం ఆపదలో ఉన్నవారికి అండగా నిలుద్దాం" ఇదే మన ప్రజానాయకుడికి మనం అందించే అపూర్వ కానుక అని అన్నారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ రాగం నాగేందర్ యాదవ్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ప్రతి ఒక్కరూ మనసారా కోరుకున్నారు.

# ఆయుష్ విద్యార్థుల సమ్మెకు మద్దతు తెలిపిన అమీర్‌పేట కార్పొరేటర్ కేతినేని సరళ




**సనత్‌నగర్ (ప్రశ్న న్యూస్)** డిపార్ట్ మెంట్ ఆయుష్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రభుత్వ ఆయుర్వేద వైద్య విద్యార్థులు స్తైప%శీ%డ్ పెంపుకోసం సమ్మె చేపడుతున్నారు. అమీర్ పెట్ డివిజన్ కార్పొరేటర్ కేతినేని సరళ ఆయుర్వేద పీజీ మరియు జూనియర్ డాక్టర్ల సమ్మెకు మద్దతు తెలిపి ప్రభుత్వం వెంటనే వీరికి స్టైఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# గృహలక్ష్మి దరఖాస్తు గడువును పొడిగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డిమాండ్.




**మంథని (ప్రశ్న న్యూస్ )** మంథనిలోని మీసేవ కేంద్రాల వద్ద గృహలక్ష్మి దరఖాస్తుదారులతో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ. అర్హులైన నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, గతంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేసిన పోరాట ఫలితంగా ప్రభుత్వం గృహ లక్ష్మీ పథకాన్ని తీసుకువచ్చిందని, ఈ గృహలక్ష్మి పథకానికి 3 లక్షల రూపాయలు సరిపోవని ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా 5 లక్షల రూపాయలు ఇవ్వాలని. గృహలక్ష్మి దరఖాస్తులు కేవలం మూడు రోజులే ఇవ్వడం వల్ల చాలామంది నిరుపేదలు దరఖాస్తు చేసుకోవడం లేదని, కులము, ఆదాయం సర్టిఫికెట్లు కావాలని నిబంధన పెట్టడం వల్ల మీ సేవలో చుట్టూ తిరుగుతూ దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారని, దరఖాస్తు గడువును నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని దరఖాస్తు దారుల ఎంపిక గ్రామసభల ద్వారానే తీర్మానం చేయాలని అదే విధంగా కులం, ఆదాయం సర్టిఫికెట్ల సదరం సర్టిఫికెట్లను ఇవ్వాలన్న నిబంధనలను తొలగించాలని, గ్రామీణ ప్రాంతంలో చాలామందికి ఇండ్ల స్థలాలకు పట్టాలు లేవని కేవలం మహిళల పేరుపైనే దరఖాస్తు చేసుకోవాలన్న నిబంధనలు సరికాదని, భార్యాభర్తల్లో ఎవరికి, ఒక్కరి పేరుపైన పట్టా ఉన్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావు రవి, దరఖాస్తుదారులు పెద్ద మొత్తంలో ధర్నా లో పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకంపై స్పష్టత ఇవ్వండి

## డీసీసీ మైనార్టీ చైర్మన్ మహమ్మద్ ఖాన్



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్ ) గృహలక్ష్మి పథకం దరఖాస్తు సమాచారం పూర్తిస్థాయిలో ప్రజలకు చేరలేదని, ఆ నోట ఈ నోట తెలుసుకుని ప్రజలు దరఖాస్తు చేసుకునేందుకు ఉరుకులు పరుగులు పెడుతున్నారని అధికారులు గృహలక్ష్మి పథకంపై పూర్తి స్థాయి వివరాలతో కూడిన జీఓ కాపీని విడుదల చేయాలనీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ డిమాండ్ చేశారు. అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకునేందుకు కావలసిన నియామక పత్రలలో (కులం, నివాస ధ్రువీకరణ పత్రాలు) తీసుకోవాలంటే 15 రోజుల వ్యవధి పడుతుందని, కానీ 10వ తేదీతో గడువు ముగుస్తుందని తెలియడంతో ప్రజలు ఆందోళనకు గురి అవుతున్నారన్నారు. దరఖాస్తు ఫారంలో ఓటర్ ఐడి కార్డు అడిగిన తర్వాత కూడ నివాస ధ్రువీకరణ పత్రం అవసరమా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఈ పథకం ద్వారా పేద ప్రజలకు లబ్ధి చేకూర్చే ఉద్దేశం ఉంటే తక్షణమే గృహలక్ష్మి పథకానికి సంబంధించిన జీఓ పత్రాలను విడుదల చేసి, దరఖాస్తు తేదీని ఈ నెలాఖరు వరకు పొడిగించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెల్ల రేషన్ కార్డు ఉండి అర్హులైన ప్రతి పేదవారికి వేలాది సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ళను ఇవ్వటం జరిగిందన్న ఆయన ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపు టెండర్లకు ఇచ్చిన సమయం కూడా, ఇల్లు లేని వారు దరఖాస్తు చేసుకునేందుకు ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గృహలక్ష్మి పథకం యొక్క సమాచారాన్ని పూర్తిస్థాయిలో ప్రజలకు చేరవేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జెండా ఆవిష్కరించిన గడ్డం రాజశేఖర్



**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ లోని డీసీసీ కార్యాలయంలో కొత్తగూడెం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గడ్డం రాజశేఖర్ మాట్లాడుతూ యువత తలచుకుంటే ఏదైనా సాధించగలమని, రానున్న ఎన్నికల్లో యువత కీలక పాత్ర పోషించాలని, రాజీవ్ గాంధీ, ప్రియాంక గాంధీ ప్రవేశ పెట్టిన వరంగల్ డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ లను గడప గడపకు చేర్చి కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. 1960లో యువజన కాంగ్రెస్ ఏర్పాటు చేయడం జరిగిందని, 1970వ దశకంలో సంజయ్ గాంధీ నాయకత్వంలో, యువజన కాంగ్రెస్ చెట్ల పెంపకం, కుటుంబ నియంత్రణ వంటి కార్యక్రమాలను చేపట్టిందని, గృహ హింస, వరకట్న మరణాలకు వ్యతిరేకంగా పోరాడిందన్నారు. సంజయ్‌గాంధీ మరణానంతరం రాజీవ్‌గాంధీ యువజన కాంగ్రెస్ బాధ్యతలు చేపట్టారని, 1984లో ప్రధానమంత్రి అయిన తర్వాత రాజీవ్ గాంధీ ఓటు వేసే వయస్సును 18కి తగ్గించారని, రాహుల్ గాంధీ దేశంలో ఏ పార్టీలో లేనట్లుగా కాంగ్రెస్ పార్టీలో యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ విభాగాలకు అంతర్గత ఎన్నికలు పెట్టి విద్యార్థి యువజన సంఘాల్లో కొత్త రక్తాన్ని స్వాగతించడం కోసం పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి, పినపాక ఎల్డిఎం కోఆర్డినేటర్ మోతుకూరి ధర్మారావు, జిల్లా నాయకులు అల్లాడి నరసింహారావు, గాండ్ల సురేష్, చుంచుపల్లి మండల నాయకుడు పెగడ బిక్షపతి, కొత్తగూడెం నియోజకవర్గం ఎలక్షన్ కోఆర్డినేటర్ మనీ, కొత్తగూడెం నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ కంది శివకుమార్, కొత్తగూడెం పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉస్మాన్ అలీ, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు హెచ్ మధు, పాల్వంచ మండల అధ్యక్షుడు భూక్యా గిరిప్రసాద్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు బట్టు అరుణ్, విగ్నేష్, జోసఫ్, ఉదయ్ యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మారం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట పుట్ట మధూకర్



**మంథని (ప్రశ్న న్యూస్)** మంథని మండలం ధర్మారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కసా ఐలయ్య, అక్కపాక గణేష్ లను పల్లకొండ సురేష్, తోటపల్లి మధునయ్య లు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను పరామర్శించిన జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆయన వెంట ఎంపీపీ కొండ శంకర్ జడ్పిటిసి తగరం సుమలత మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జూలూరుపాడు మండలంలోని పాపకొల్లు క్రాస్ రోడ్డు వద్ద కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన ఆదివాసి ప్రజలు చంద్రుగొండ క్రాస్ రోడ్డు నుండి పాపకొల్లు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంఘం నాయకులు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు వెదలపల్లి వీరభద్రం మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9న ఆదివాసి దినోత్సవం జరిపేందుకు అనుమతి ఇవ్వడాన్ని గౌరవిస్తున్నామని ఆదివాసి సంఘం పోరాటంలో అసలు బారిన నాయకులు కొమరం భీమ్ ఆశయాలను ఆదివాసి గూడెంలో గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాయకులు తిరుపతి రావు మాట్లాడుతూ ఆదివాసి బిడ్డలు చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని, రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాపాడుతూ ప్రజలను చైతన్య పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘం నాయకులు తెల్లం నరసరావు దొర, పూనెం సూరయ్య, సోడే శ్రీరాములు, ముక్తి నరసింహారావు, మీసాల వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచులు ముఖ్య నాయకులు, ఆదివాసీలు పాల్గొన్నారు.

# చట్టం ఎవరి చుట్టం కాదు : ట్రాఫిక్ ఎస్సై నరేష్

**- ట్రాఫిక్ నిబంధనలను కటువుగా అమలు చేస్తాం - కొత్తగూడెంలో ట్రాఫిక్ ఎస్ఐ స్పెషల్ డ్రైవ్**

**- 100 వాహనాలు పట్టుకొన్న ఎస్సై నరేష్ - వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చిన కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్**





**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా బుధవారం భద్రాద్రి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ ఎస్ఐ కే నరేష్ కొరడ జులిపించారు . కొత్తగూడెం ప్రధాన సెంటర్లో కొందరు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి యదేచ్చగా రోడ్లపైకి ద్విచక్ర వాహనాలు నడుపుతున్నారని నెంబర్ ప్లేట్లు సరిగా లేని వాహనాలను సుమారు వంద వాహనాలను పట్టుకొని ముందస్తు హెచ్చరికగా కొత్తగూడెం డిఎస్పి ఆధ్వర్యంలో వాహనదారులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నిబంధనలను కటువుగా అమలు చేస్తున్నామన్నారు. వాహనదారులు నిబంధలను అనుసరించి నడపాలని ప్రత్యేకంగా నెంబర్ ప్లేట్ వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. చట్టం ముందు ఎవరు చుట్టం కాదని నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారినైనా కూడా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రధానంగా పోలీస్ శాఖలో మార్పు రావాలని పోలీస్ స్టిక్కరింగ్ వేసుకుని నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ప్రత్యేకంగా సీజ్ చేసి సుమారు 2000 రూపాయలు జరిమానా విధించారు. ట్రాఫిక్ నిబంధనలు అమలు పోలీస్ శాఖ నుంచే ప్రారంభం కావాలని ఇది ప్రతి ఒక్క వాహనదారులు గుర్తుంచుకునే విధంగా పోలీస్ వాహనాలను కూడా సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. నెంబర్ ప్లేట్లేని వాహనాల వల్ల అనేక తప్పిదాలు జరుగుతున్నాయని ఇతర రాష్ట్రాల నుంచి వాహనాలను దొంగిలించి కొందరు అసాంఘిక కార్యకాలపాలకు వినియోగిస్తున్నారని, చైన్ స్నాచింగ్ లకు, గంజాయి రవాణా వంటి వాటికి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను వినియోగిస్తున్నారని తెలిపారు . ఇలాంటి సందర్భంలోనే వాహనాల యజమానులకు అనేక ఇబ్బందులు కలుగుతాయన్న ఉద్దేశంతో ప్రతి ఒక్కరు వాహన దారులు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు వేయించుకొవాలని సూచించారు. ద్విచక్ర వాహనాలను ఎక్కువమంది చిన్నపిల్లలకు ఇస్తున్నారని అనుకోని ప్రమాదం జరిగితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అందువల్ల మైనర్ లకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులను హెచ్చరించారు.

**పోలీస్ స్టిక్కరింగ్ - నో నెంబర్ ప్లేట్ రూ.2000 జరిమానా**

బుధవారం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ సారధ్యంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో ఎక్కువమంది పోలీస్ స్టిక్కరింగ్ చేసిన వాహనాలను పట్టుకున్నారు. నెంబర్ ప్లేట్ బిగించకుండా పోలీస్ స్టిక్కరింగ్ ఉన్న వాహనాలకు ఒక్కొక్కదానికి రూ రెండు వేల రూపాయలు జరినామ విధించాలని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను అమలు చేయాలంటే ముందు పోలీస్ శాఖనుంచి మార్పు రావాలని సదుద్దేశంతో ఈ జరిమానా విధిస్తున్నట్టు తెలిపారు.

**3రోజుల్లో మరోసారి స్పెషల్ డ్రైవ్ ట్రాఫిక్ ఎస్ఐ కె నరేష్.**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రానున్న మూడు రోజుల వ్యవధిలో మరోసారి స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనను అమలు చేసే క్రమంలో ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న వాహనాలను సైతం సీజ్ చేస్తామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఎవరు ఉల్లంఘించరాదని ప్రభుత్వ ఉద్యోగులైన జరిమానా తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి దరఖాస్తు గడువు పెంచి, ఇంటి నిర్మాణానికి 10 లక్షలు ఇవ్వాలి



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) గృహలక్ష్మి దరఖాస్తు గడువు తేదీని ఈనెల చివరి వరకు పొడిగించాలని, పేదల ఇంటి నిర్మాణానికి పది లక్షలు రూపాయలు ఇవ్వాలని ప్రజాపందా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ డిమాండ్ చేశారు. గృహలక్ష్మి దరఖాస్తు గడువు తేదీని పెంచాలని డిమాండ్ చేస్తూ బుధవారం జూలూరుపాడు తాసిల్దార్ ,ఎంపీడీవో కార్యాలయాల ముందు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి తహసిల్దార్ శారద, ఎంపీడీవో కార్యాలయం సూపర్డెంట్ రవికి వినతి పత్రాలు అందించారు.. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ గతంలో సొంత ఇంటి స్థలం వారికి ఐదు లక్షలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేడు 3 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించటం దుర్మార్గకరమైన వైఖరని దుయ్యబట్టారు. నేడు పెరిగిన ధరలు రీత్యా పేదల ఇళ్ల నిర్మాణానికి పది లక్షల రూపాయలని మంజూరు చేయాలని, పేదలందరికీ ఇల్లు మంజూరు చేయని పక్షంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామని కృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మండల కార్యదర్శి భానోత్ ధర్మ, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు, ఐఎఫ్టియు మండల కన్వీనర్ రాయల సిద్దు, నాయకులు కంగాల వెంకటమ్మ కోరం జగ్గయ్య, కల్తీ రమాదేవి, మౌనిక, వసంత, సుజాత, అనసూయ, సవిత, రంజిత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్ షాప్ టెండర్ లకు 15 రోజులు గడువు ఇచ్చి. గృహ లక్ష్మి పథకానికి నాలుగు రోజుల గడువు ఇస్తారా

**- బిజెపి రాష్ట నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**



**మంథని( ప్రశ్న న్యూస్ )** పెద్దపల్లి జిల్లా మంథని బీజేపీ పార్టీ ఆఫీస్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం వారు మాట్లాడుతూ. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహ లక్ష్మి పథకం నాలుగు రోజులు గడువు పెట్టడం ఎంత వరకు సమంజసం, గృహలక్ష్మి అని ఒక పథకం పెట్టి ఈ పథకం దీని గురించి అవగాహన చేయకుండా ఏ విధంగా కూడా ప్రజలకు దీని గురించి ఒక వివరిస్తూ వాళ్లకి ప్రాపర్ గా ఇన్ఫర్మేషన్ ఇయ్యకుండా కేవలం నాలుగు రోజులకు గడువు ఇచ్చి అప్లికేషన్లు పెట్టుకోవాలని చెప్పి ప్రజలందరికీ దీనికి కావాల్సిన ప్రొసీజర్ ఏది కూడా తెలియకుండా కేవలం ఒక నాలుగు రోజులు మొత్తం అప్లికేషన్ చేయాలని చెప్పడం ప్రజల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందొ తెలుస్తుంది మంథని నియోజకవర్గం లో 70 నుండి 80 శాతం నిరుపేదల భూమలు అబాది, ఇందిరమ్మ ఇనా ము భూములు, అసైన్డ్ భూములు, గ్రామ కంఠం భూములు ఎక్కువగా ఉన్నాయి, ప్రభుత్వం గృహలక్ష్మి పథకానికి నిర్దేశించిన మార్గదర్శకాలతో సంబంధం లేకుండా నియోజకవర్గంలో పట్టాలతో సంబంధం లేకుండా గ్రామీణ స్థాయిలో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి నిజమైన నిరుపేదలను పారదర్శకంగా ఎంపిక చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది..ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిది పోతారవేణి క్రాంతికుమార్, అసెంబ్లీ కో కన్వినర్ నాంపల్లి రమేష్, మండల అధ్యక్షులు విరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, మండల ఇంచార్జ్ తోట మధుకర్, ఉప అధ్యక్షులు రేపాక శంకర్, ఎస్ సి మోర్చా మండల అధ్యక్షులు బూడిద రాజు, మంథని అసెంబ్లీ కో-కన్వీనర్ తొట్ల రాజు, సీనియర్ నాయకులు సత్య ప్రకాష్, మల్లిక్ పటేల్,పట్టణ ప్రధాన కార్యదర్శి ఎడ్ల సాగర్, ఉప అధ్యక్షులు దాసరి శ్రవణ్, గురువేష్,బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బుర్ర రాజు, మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షులు షరీప్,యువ నాయకులు నరామల్ల విజయ్, ఆర్ల సదానందం, తదితరులు పాల్గొన్నరు

# చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాలిలి ప్రిన్సిపాల్: డాక్టర్ పి. వెంకటేశ్వర్లు





**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్ )** ఆజాది కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా "మేరీ మాటీ మేరా దేశ్" కార్యక్రమము స్థానిక ఎస్.కె.ఆర్ డిగ్రీ కళాశాల లో ప్రిన్సిపల్ డాక్టర్ పి.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా ఈ రోజు నుండి జరుగుతున్న కార్యక్రమమున కు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని ఎస్ కే ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వెంకటేశ్వర్లు అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం అధ్యాపకులతో విద్యార్థులతో కలిసి ప్రతి ఒక్కరు విధిగా చెట్లు నాటాలని వాటి పరిరక్షణకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం అధ్యాపకులు, విద్యార్థులతో చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల అధ్యాకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ గోవిందు సురేంద్ర మాట్లాడుతూ చెట్లకు, మనిషికి అవినాభావ సంబంధాలు ఉన్నాయన్నారు. మనిషి ఆరోగ్యంగా మంచి గాలిని స్వీకరించాలంటే ఎన్ని కోట్లు ఖర్చు పెట్టిన స్వచ్ఛమైన ఆక్సిజన్ ను తీసుకోలేమన్నారు. కాని ఒక చెట్టు ద్వారా ఎంతో స్వచ్ఛమైన గాలిని తీసుకోవచ్చని వారు తెలిపారు. ఐ.క్యు .ఏ. సి కో ఆర్డినేటర్ డాక్టర్ శివ ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చెట్లు పచ్చగా ఉన్నప్పుడే మానవాలికి మనుగడ ఉంటుందని, కళాశాల జాతీయ సేవా పథకం ద్వారా ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణం అని, ప్రతి ఒక్కరూ చెట్లను పెంచడం అలవాటుగా మార్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. నూతనంగా మొదటి దశ లో కళాశాలలో డిగ్రీ అడ్మిషన్ పొందిన విద్యార్థులుచే ఎస్ కే ఆర్ డిగ్రీ కాలేజ్ ఆవరణములో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వెంకటేశ్వర్లు వైస్ ప్రిన్సిపాల్ డా.వై.శ్రీనివాసులు, కోఆర్డినేటర్ డాక్టర్ శివప్రసాద్ డాక్టర్ గోవిందు సురేంద్ర, వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ పి.నారాయణ రాజు, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ కెపి.కృష్ణమూర్తిమహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ డా. జి. జాన్సీ వాణి, తదితర అధ్యాపకులు అధ్యపకేతర సిబ్బంది మరియు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా దివస్ పురస్కరించుకొని జెండా ఎగరవేత

**- బ్రిటిష్ అరాచక పాలనను గుర్తుకు తెస్తున్న బిఆర్ఎస్,బిజెపి ప్రభుత్వాలు**

**- క్విట్ ఇండియా తరహాలో క్విట్ బిజెపి,బిఆర్ఎస్ ప్రభుత్వాలను ప్రజలంతా గద్దె దించాలి, రాజ్ ఠాగూర్**



**పెద్దపల్లి (ప్రశ్న న్యూస్)** గోదావరిఖని పట్టణంలోని రీగల్ షూ మార్ట్ సర్కిల్ ఏరియాలో క్విట్ ఇండియా ఉద్యమ దినాన్ని పురస్కరించుకొని రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ డిసిసి అధ్యక్షులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజల మధ్య భారత జాతీయ జెండా త్రివర్ణ పతాకం ఎగురవేసి జాతీయ గీతాలాపన చేసిన అనంతరం మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాట ఉద్యమంలో భారతీయులను బానిసలుగా అనగదొక్కి బ్రిటిష్ పాలకులు ఎన్నో అరాచకాలను ఎన్నో అవమానాలను భారత ప్రజలపై మోపి ఎనలేని నష్టాన్ని మిగిల్చి ఎంతో మంది ప్రజల ప్రాణ త్యాగాల అనంతరం మొక్కవోని ధైర్యంతో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన క్విట్ ఇండియా అనే ఉద్యమంతో తలపెట్టిన నినాదాన్ని ప్రతి ఒక్క భారతీయుడు పాటించి ఇవాళ బ్రిటిష్ పాలకులు భారతదేశాన్ని త్యజించే పరిస్థితి కల్పించిన రోజు ని ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు అని అలాగే 1200 మంది అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడ్డ బంగారు తెలంగాణలో బి.ఆర్.ఎస్ అలాగే అటు సెంట్రల్ ప్రభుత్వంలో కొనసాగుతున్న బిజెపి పాలనలో నాటి బ్రిటిష్ పాలకుల అరాచకత్వ పాలనను గుర్తుకు తెస్తున్నారని రాబోయే రోజుల్లో ప్రజలంతా యావత్ ప్రజానీకం ఇటు రాష్ట్రంలో అటు దేశంలో బిఆర్ఎస్ పాలనను బిఏ బిజెపి పాలనను తుదిముట్టించేదాకా క్విట్ ఇండియా ఉద్యమ తరహాలో క్విట్ బిజెపి కిట్ బి.ఆర్.ఎస్ అనే నినాదంతో వారిని గద్దె దించేదాకా అలుపెరుగని పోరాటం ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో రాజ్ ఠాగూర్ తో పాటు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు కార్పొరేటర్లు బీసీ సెల్ అధ్యక్షులు మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆల్ విభాగాలా నాయకులు యువజన విభాగం నాయకులు పలువురు కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ను కలిసిన బీజేపీ నాయకులు




**సనత్‌నగర్ (ప్రశ్న న్యూస్)** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ సీఐ రాంప్రసాద్ ను.మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ సీనియర్ నాయకులు లింగంపల్లి నర్సింగరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల మహేష్ కుమార్, సుమన్ కుమార్, కుషల్ కుమార్, శివ ప్రసాద్, రమేష్ గౌడ్, ప్రతాప్, రాజేందర్ తదితరులు కలిశారు.

# కారు ఢీకొనడంతో యువకునికి తీవ్ర గాయాలు



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని మండలం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఖమ్మం పల్లి టర్నింగ్ వద్ద బుధవారం సాయంత్రం నాంపల్లి రాజేందర్ కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో నాంపల్లి రాజేందర్ ఆటో డ్రైవర్ కాలు విరిగింది. రోడ్డు దాటుతున్న సమయంలో కారు ఢీ కొట్టింది. కార్ డ్రైవర్ అతి వేగంతో ప్రమాద స్థలము నుండి పరార్ అయ్యాడు. రాజును మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం కరీంనగర్ కు తరలించారు.

# అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవం సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ విస్తృత స్థాయి సమావేశం.



**సనత్‌నగర్ (ప్రశ్న న్యూస్)** అంతర్జాతీయ ఆదివాసీలదినోత్సవం సందర్భంగా బాపూనగర్ కమ్యూనిటీ హాల్లో బాపూనగర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిసింగ్ యాదవ్ ఆధ్వర్యంలో మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. అన్యాయం జరిగిన తరువాత న్యాయ పరిష్కారానికై కోర్టుకు వెళ్లలేని వారికి, ఉచితంగా న్యాయ సేవలు కూడా అందిస్తారు. సమాజంలోని బలహీన వర్గాలకు న్యాయాన్ని పొందే అవకాశాలు నిరాకరించబడకుండా చూసేందుకు మరియు గొంతులేని వారి గొంతును వినిపించడానికి మరియు వారికి న్యాయ సేవలను ఉచితంగా అందించడానికి 1987 సంవత్సరంలో లీగల్ సర్వీసెస్ అథారిటీస్ చట్టం స్థాపించబడింది. వారి మనోవేదనలను పరిష్కరించడానికి మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, మొదటి అంతస్తు, నాంపల్లి లేదా పారా లీగల్ వాలంటీర్ అనంత రెడ్డి ద్వారా గాని సంప్రదించవచ్చని తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం-రఘునాథ్ యాదవ్

**- ఇందిరమ్మ రాజ్యం పునర్నిర్మాణానికి కదులుతున్న యువ సైన్యం**

**- ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో పలు పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరిక**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ అన్నారు.ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ,స్థానిక యువజన కాంగ్రెస్ నాయకులు బాల గణేష్,విజయ్ కుమార్ రెడ్డి, బాబిల ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు మహిళలు కాంగ్రెస్ పార్టీలో రఘునాథ్ యాదవ్ సమక్షంలో చేరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజల దశాబ్దాల కలను, ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని కేసీఆర్ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నయా నిజంను తరిమి కొట్టాలంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని రానున్న ఎన్నికల్లో కెసిఆర్ ను ఫామ్ హౌస్ కి పరిమితం చేసే సత్తా కేవలం కాంగ్రెస్ పార్టీకీ మాత్రమే ఉందన్నారు. అందుకోసం మనమంతా కలిసికట్టుగా పనిచేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు అరుణ యాదవ్,సూర్య వంశీ,ప్రళిత్, రాములు గౌడ్,కర్ణాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,కుమార్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఎమ్మెల్యే డ్రామాల

# పాదయాత్ర: కొంద్రన్ పల్లీ గిరిబాబు

**- ప్రజా సమస్యలను తీర్చడంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి పూర్తిగా విఫలం**



**ఉప్పల్ ( ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలు ఎమ్మెల్యే కు తెలియదా అని తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంద్రన్ పల్లీ గిరిబాబు అన్నారు. ఎన్నికలు సమీపించడం తో ప్రజా సమస్యలు తెలుసుకుని తీరుస్తానని తప్పుడు హామీలతో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి నాలుగున్నర సంవత్సరాల్లో ప్రజా సమస్యలు ఎందుకు తీర్చలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే చేసే పాదయాత్రలో ప్రభుత్వ అధికారులు లేకుండా ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారా.? మరి వాటిని తీర్చేది ఎప్పుడు అన్నారు. స్థానిక అధికారులకు ప్రజా సమస్యలు తెలవవా.? ఇన్ని సంవత్సరాల నుండి మీరు ఇంటికే పరిమితమై ఎన్నికల కోసం చేసే ఈ పాదయాత్రను ప్రజలు నమ్మరు అన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో డ్రైనేజీ నుండి మురికి నీళ్ల రోడ్లపై పారుతున్న లో ప్రెషర్ నీటి తో ప్రజలు బాధపడుతున్న గుంతల రోడ్లతో ప్రజలు ఇబ్బంది పడుతున్న కాలనీలలో రోడ్లు తవ్వి ప్యాచ్ వర్క్ వేయకుండా రోడ్లన్నీ గుంతల మయంగా మారడం డబుల్ బెడ్ రూమ్ ఆశ్ని చూపి పేరుకున్న ప్రజలకు ఇంతవరకు డబుల్ బెడ్ రూమ్ లు ఎక్కడున్నాయని ప్రశ్నించారు. వంద పడకల ఆసుపత్రి ఎక్కడ.? ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఎక్కడ.? ఎన్నికల సమయం దగ్గర పడడంతో ప్రజా సమస్యలు తీరుస్తానని పాదయాత్ర చేస్తూ ప్రజల్ని మభ్యపెడుతు ఇన్ని రోజుల పాదయాత్రలో ఎన్ని ప్రజా సమస్యలు తీర్చారని గిరిబాబు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై అధికారులతో సమీక్షించి సమస్యలు తీర్చాలన్న అవగాహన ఎమ్మెల్యే భేతి కి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. నియోజకవర్గంలో చదువుకున్న యువత ఇబ్బందుల్లో ఉంటే ఎంతమంది ఉప్పల్ నియోజకవర్గ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారో తెలపాలని ఈ సందర్భంగా గిరిబాబు డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందుంటా: ఆనంద్ గౌడ్

**- మూసివేసిన గేటు తెరవకపోతే ప్రాణాలైనా అర్పిస్తా**






**అంబర్ పేట (ప్రశ్న న్యూస్)** అంబర్ పేట్ గాంధీబొమ్మ నుండి పటేల్ నగర్, ప్రేమ్ నగర్, నరేంద్ర నగర్, బాపూనగర్, వెంకట్ రెడ్డి నగర్ ప్రజలకు సిపిఎల్ పోలీసు లైన్ చిన్న సందు దారి నుండి ప్రజలు ప్రయాణించేవారు. ఈ మధ్యకాలంలో మొదట గా అంబర్ పేట్ మెయిన్ రోడ్డు నుండి వచ్చే రోడ్డుని సిపిఎల్ పోలీసులు మూసివేశారు. ఆ తర్వాత పోలీస్ క్యాంటీన్ వద్ద ఉన్న మరొక దారిని మూసి వేశారు. ఈ రోజు ప్రభుత్వ పాఠశాల సిపిఎల్ మసీదు వద్ద ఉన్న ఒక చిన్న సందు దారిని మూసివేశారు. ఉన్న దారి వల్లే రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని ఇంకోపక్క చిన్న దారి ఇస్తే వేలాదిమంది ప్రజలు ఇబ్బంది లేకుండా ప్రయాణిస్తారని నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ కు ఈ మధ్య నే వినతి పత్రాన్ని అందజేశాము, కానీ ఉన్నదారినే మూసి వేస్తే ప్రజలకు ఇబ్బందిగా మారిందని పిల్లలకు స్కూళ్లకు వెళ్లాలన్న ఆఫీసులకు వెళ్లాలన్న ఆ చిన్న సందు నుండే అందరూ వెళ్లేవారని ఇప్పుడు ఆ సందును మూసివేయడంతో అందరికీ ఇబ్బందికరం గా మారిందని వెంటనే మూసివేసిన దారిని తిరిగి వెంటనే తెరవాలని లేనియెడల ఆమరణ దీక్ష చేసి గేటు ముందే నా ప్రాణాలైనా అర్పిస్తానని ఓ బి సి మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్, నేషనల్ బ్యాక్వర్డ్ క్లాస్ రాష్ట్ర అధ్యక్షుడు గంధ మల్ల ఆనంద్ గౌడ్ తెలిపారు. అధికారులు తాము చేసిన పొరపాటును సరిదిద్దుకొని ప్రజల సౌకర్యార్థం వెంటనే మూసివేసిన సందు దారిని తెరవాలని ప్రజలకు ఇబ్బందికరంగా మారకుండా అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బిసి బిల్లు కై పార్లమెంట్ వద్ద బీసీ ల భారీ ప్రదర్శన?.

**న్యూ ఢిల్లీ :** పార్లమెంట్ లో బిసి బిలు పెట్టాలని ,బి.సి లకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బిసి బడ్జెట్ ను2 లక్షల కోట్లకు పెంచాలని, కేంద్రం లో బి.సి లకు ప్రతేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి 2 లక్షల కోట్లతో ప్రతేక అభివృద్ధి పథకం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో గుజ్జ సత్యం జాతీయ ఉపాధ్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం మరియు లాల్ కృష్ణ తెలంగాణ కన్వీనర్ అధ్యక్షతన బీసీ లు మహా ధర్నా నిర్వహించారు. వైయస్సార్సీపి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు అతిధిగా హాజరయ్యారు .తెలుగు రాష్ట్రాలనుండి వందలాది మంది వివిధ బిసి సంఘాలు, అనుబంద సంఘాలకు చెందినా కార్యకర్తలు హాజరైనార్టు.అంతకు ముందు పార్లమెంటు వద్ద ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్బంగా భారీ ఎత్తున పొలిసు బలగాలను మొహరించారు.ఈ సందర్బంగా ధర్నాను ఉద్దేశించి ఆర్, కృష్ణయ్య మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ – పార్లమెంట్ ఎన్నికలలో బి సి లకు అన్ని రాజకీయ పార్టీలు బి సి లకు 50 శాతం టికెట్లు ఇవ్వాలని కోరారు. బి.సి లకు అన్యాయం చేసే పార్టీల బరతం పడతామని హెచ్చరించారు.అన్ని రాజకీయ పార్టీలు బి సి లను ఓటు బ్యాంకు గా వాడుకుంటున్నారు. రాజ్యాధికారంలో వాట ఇవ్వకుండా 75 సం.లుగా అన్యాయం చేస్తూన్నారు. జెండాలు మోసుకుంటు, జిందాబాద్ ల నినాదాలు ఇస్తూ బిసిలను వాడుకుంటున్నారని విమర్శించారు.

బి సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెంచాలని,త్వరలో జరుపబోయే జనాభా గణనలో కులాల వారి లెక్కలు తీయాలని డిమాండ్ చేసారు.అలాగే బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఈ మేరకు రాజ్యాంగాన్ని సవరించాలని,బి.సి ల విద్య – ఉద్యోగ రిజర్వేషన్లు పై యున్న క్రిమిలేయర్ ను తొలగించాలని డిమాండ్ చేసారు.. బి.సి లకు పారిశ్రామిక పాలసీ లో 50 శాతం కోటా ఇవ్వాలని. హై కోర్టు – సుప్రీంకోర్టు జడ్జిల నియమాకంలో ఎస్సీ/ఎస్టీ/బీసీ– రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని,ప్రైవేటు రంగం లో ఎస్సీ/ఎస్టీ/బీసీ లకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేసారు. ఈ మహా ధర్నాలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం,తెలంగాణా రాష్ట్ర కాన్వినర్ లాల్ కృష్ణ, బిసి విద్యార్ధి సంఘం తెలంగాణా అద్యక్షులు అంజి, బిసి ఐక్యవేదిక అద్యక్షులు అనంతయ్య, డిల్లీ ఇంచార్జ్ కర్రి వేనుమాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌటుపల్లి సురేష్ మరియు తెలంగాణ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ జలపల్లి కిరణ్, హైదరాబాద్ గ్రేటర్ ఉపాధ్యక్షులు పండరినాథ్, రఘుపతి ,వంశీ , మురళి , నాగేశ్వరరావు ,పెండిప్రోలు రామ్మూర్తి, శ్రీమన్నారాయణ భూమన యాదవ్ , రాందేవ్ పాల్గొన్నారు.

# అంగట్లో తహసీల్దార్ బదిలీలు



- అడ్డగోలుగా బదిలీలు చేస్తున్న సీసీఎల్ఏ
- ఎమ్మార్వోలకు కోరుకున్న చోటకు ట్రాన్ఫర్లు
- చేతులు మారుతున్న లక్షలాది రూపాయలు
- ఒక్కో బదిలీకి రూ. 5- 8 నుంచి లక్షల బేరం
- ఎన్నికల సంఘం నిబంధనలకు తూట్లు
- అర్హులకు అన్యాయం చేస్తున్న ఉన్నత అధికారులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ బదిలీలు అడ్డగోలుగా జరుపుతున్నారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పాటించకుండా ఇష్టారీతిన బదిలీల పర్వం కొనసాగిస్తున్నారు.మూడేళ్లకు మించి ఒకే దగ్గర పనిచేస్తున్న తహసీల్దార్లను బదిలీ చేయాలని ఎన్నికల సంఘం గతంలోనే ఆదేశాలిచ్చింది. ఈ మేరకు రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో తహసీల్దార్లకు కోరుకున్న చోటకు రెండు, మూడు సార్లు బదిలీలు జరుగుతుండటం అటు ప్రజల్లో, ఇటు అధికార వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. దీనికి కారణం సీసీఎల్ఏ ఉన్నతాధికారులు ఇష్టారీతిన బదిలీలు చేస్తుండమే. ముందస్తు అంచనా లేకుండా, ఎలాంటి కసరత్తులు లేకుండా అందిన కాడికి దోచుకుంటూ విపరీతమైన డబ్బును ఏరులుగా పారిస్తున్నారు. ఉన్నతాధికారుల నుంచి సెక్షన్ ఆఫీసర్ వరకు అంతా అధికార మాయ జరుగుతోంది. ఫలితంగా ఒక్కో తహసీల్దార్ ట్రాన్స్ ఫర్ అయ్యేందుకు రూ.5 నుంచి రూ.8 లక్షల వరకు రేటు కడుతున్నారని చర్చ జరుగుతుంది. సీసీఎల్ఏ కేంద్రంగానే ఈ వ్యవహారం నడుస్తోందని తెలుస్తోంది.

### మా మండల తహసీల్దార్లు ఎవరు.?

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చాలా మండలాల్లో ప్రజలకు తమ తహసీల్దార్లు ఎవరో తెలియక ఆందోళన చెందుతున్నారు. నిత్యం మండల రెవెన్యూ కార్యాలయంలో వివిధ సేవలు పొందే ప్రజలకు తమ ఎమ్మార్వో ఎవరో తెలియక తికమక పడుతున్నారు. చీఫ్ కమిషనర్ ఫర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి నవీన్ మిట్టల్ బాధ్యతలు స్వీకరించాక బదిలీల పర్వం ఊపందుకుందన్న ప్రచారం జరుగుతోంది.

**మండలం - తహసీల్దార్ పేరు**
**- బదిలీ మండలం**
**- కొత్త మండలం**
**ముషీరాబాద్ -**
**అయ్యప్ప -**
**తలకొండపల్లి**
**- నందిగామ**

తలకొండపల్లి తహసీల్దారుగా గత సంవత్సరన్నర నుంచి పని చేస్తున్న కృష్ణ హైదరాబాద్ లోని సరూర్ నగర్ మండలానికి ఆగస్ట్ 3న బదిలీ అయ్యారు. అదే రోజు హైదరాబాద్ లోని ముషీరాబాద్ నుంచి తహసీల్దార్ అయ్యప్ప తలకొండపల్లిలో బాధ్యతలు స్వీకరించారు. మూడు రోజులు గడువక ముందే మంగళవారం సదరు తలకొండపల్లి అయ్యప్పను షాద్ నగర్ డివిజన్ పరిధిలోని నందిగామ మండలానికి బదిలీ అయ్యారు. దీంతో వివిధ మండలాల ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ప్రస్తుతం తలకొండపల్లి తహసీల్దార్ పోస్ట్ ఖాళీగా ఉంది. తహసీల్దార్ పోస్ట్ ఖాళీగా ఉండటంతో డిప్యూటీ తహసీల్దార్ సంతోష్ ఇంఛార్జ్ ఎమ్మార్వోగా బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ ఉప్పల్ తహసీల్దార్ గా ఆగస్ట్ 7న బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ కృష్ణారెడ్డి రాత్రికి రాత్రే ఆర్డీఓగా పదోన్నతి పొందారు. దీంతో ఉప్పల్ మండలానికి తహసీల్దార్ పోస్ట్ ఖాళీగా ఉంది. దీంతో ప్రజలకు ప్రభుత్వం నుంచి అందే వివిధ సేవల్లో తీవ్ర అసౌకర్యం, జాప్యం కలుగుతున్నాయి. ఇలా రాష్ట్రంలో చాలా చోట్ల బదిలీలు చేపట్టారు. ఎవరికి నచ్చిన స్థానాల్లో వాళ్ళు బదిలీ అవుతున్నారు కారణం మామూళ్ల మయంగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### కోరుకున్న చోటకు బదిలీలు..

గత మూడేళ్లుగా తెలంగాణలో బదిలీలు జరగలేదు. దీంతో దొరికిందే సందు, ఒక్కో తహసీల్దార్ రెండు, మూడు చోట్లకు బదిలీ అవుతున్నారు. బదిలీల్లో ఏ ఇబ్బంది ఉన్నా వెంటనే సీసీఎల్ఏ కార్యాలయానికి ఫోన్ కొట్టడం, కావాల్సిన చోటుకు పోస్టింగ్స్ తెచ్చుకోవడం పరిపాటిగా మారింది. జగిత్యాల జిల్లాకు చెందిన ఓ అధికారి, ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పనిచేస్తున్నారు. అతనికి సాధారణ బదిలీల్లో వేరే చోటుకు పోస్టింగ్ వచ్చింది. దీంతో తాను కోరుకున్న జిల్లా పెద్దపల్లి కావడంతో వెంటనే అతనికి పెద్దపల్లి జిల్లాకు పోస్టింగ్స్ ఇచ్చేశారు.

### బదిలీల్లో పారదర్శకతకు తూట్లు..

రాజధాని హైదరాబాద్ నగరంలోని నాంపల్లిలో ఉండే సీసీఎల్ఐ, రాష్ట్రంలోని భూ పరిపాలన ప్రధాన కేంద్రంగా పిలువబడుతోంది. రెవెన్యూ శాఖకు సంబంధించి ఏ పనైనా ఇక్కడే జరుపుతారు. అయితే కొద్ది నెలల్లోనే తెలంగాణలో ఎన్నికలు జరగనుండంతో భారీగా బదిలీలకు తెరలేపారు. సీసీఎల్ఏ కమిషనర్ పోస్ట్ ఖాళీగా ఉండటంతో తాజాగా ప్రభుత్వం నవీన్ మిత్తల్ ను నియమించింది. ఈ మేరకు గత వారం, 10 రోజుల నుంచి భారీ స్థాయిలో డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్ల బదిలీలు జరుగుతున్నాయి. అయితే ఎమ్మార్వోల బదిలీల్లో మాత్రం భారీగా పోస్టింగ్స్ తారుమారు అవుతున్నాయి. ఇచ్చిన వారికే మళ్లీ మళ్లీ జిల్లాలు, మండలాలను మార్చుతూ పోస్టింగ్స్ ఇస్తుండటం పట్ల ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. లక్షలాది రూపాయలు చేతులు మారుతుండటం ఓ వైపు, అర్హులైన తహసీల్దార్లకు అన్యాయం ఓ వైపు జరుగుతోంది. ఎన్నికల సంఘం నిబంధనలకు, సీఎం కేసీఆర్ ఆశయానికి విరుద్ధంగా సీసీఎల్ఐ ఇష్టారీతిన ఒక పద్ధతి లేకుండా బదిలీలు చేపట్టింది. దీంతో నిజాయితీ గల తహసీల్దార్లకు అన్యాయం జరుగుతోంది. వెంటనే అక్రమ బదిలీలను రీ కాల్ చేసి అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ వ్యక్తమవుతోంది.

## ప్రభుత్వాసుపత్రిలో శిశువుల తారుమారు

**మహబూబాబాద్** మహబూబాబాద్ ప్రభుత్వాసుపత్రి లో శిశువులు తారు మారు కావడం కలకలం సృష్టించింది. ఎస్.ఎన్.సి.యు సిబ్బంది సుమిత్ర బాబు ను సునిత కు అప్పగించారు.గంట తర్వాత సుమిత్ర కుటుంబ సభ్యులు గుర్తించి వైద్య సిబ్బంది తో వాగ్వాదానికి దిగారు. జరిగిన తప్పు ను వైద్య సిబ్బంది తెలుసుకొని సునిత దగ్గరి బాబును సుమిత్ర కు అప్పగించి మరోసారి ఈ విధంగా జరగకుండా చూస్తామని హామీని ఇవ్వడంతో వివాదం సద్దు మణిగింది.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన భూక్య సుమిత్రకు జూలై 31వ తేదీన మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి అయింది. పండంటి బాబుకు జన్మనిచ్చింది. బాబు కు పసరికలు కావడంతో ఎస్.ఎన్.సి.యు లోని బాక్స్ లో ఉంచారు. కేసముద్రం మండలం దస్రు తండా చెందిన సునిత ఈ నెల 4 వ తేదీన ప్రసూతి కాగా పాపకు జన్మనిచ్చింది. పాప కు శ్వాస సరిగా ఆడకపోవడం తో ఎస్.ఎన్. సి.యు లోని బాక్స్ లో ఉంచారు. బాబు కు ఫీడింగ్ ఇవ్వడం కోసం ఎస్.ఎన్.సి.యు లో నుండి సుమిత్ర బాబు ను సునిత కు ఇచ్చారు. బాబు ని తీసుకున్న సునిత కుటుంబ సభ్యులు వార్డుకు వచ్చారు. కొంత సమయం తర్వాత వార్డు లోని కొంత మంది మీకు పాప పుట్టింది కదా, బాబు ఎక్కడ నుండి వచ్చాడు అని ప్రశ్నించారు. ఈ విధంగా ప్రశ్నిస్తున్న సమయంలో సునిత వద్ద ఉన్న బాబు ను అమ్మమ్మ చూసి బాబు కు ఉన్న కాటుక బొట్టును నేనే పెట్టిన.. ఇతడు మా బాబే మీ దగ్గరికి ఎలా వచ్చాడు అని వారితో, సిబ్బంది తో వాగ్వాదానికి దిగింది. దీంతో తప్పును తెలుసుకున్న సిబ్బంది బాబును సుమిత్రకు అప్పగించారు. మరోసారి ఇలా జరగకుండా చూస్తామని హామీని ఇచ్చారు. దీంతో వివాదం సద్దుమనిగింది. విషయం తెలుసుకున్న బ్లూ కోట్స్ సిబ్బంది వెంటనే హాస్పిటల్ కు చేరుకుని విచారణ చేపట్టారు..

## గుడివాడలో మెగాస్టార్ అభిమానుల ఆందోళన

**గుడివాడ** మెగాస్టార్ చిరంజీవిపై మాజీ మంత్రి కొడాలి నాని చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కృష్ణాజిల్లా గుడివాడలో చిరంజీవి అభిమానులు చేసిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది.డౌన్ డౌన్ కొడాలి నాని... జై చిరంజీవ అంటూ నినాదాలు చేస్తూ పట్టణ పుర వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తున్న చిరంజీవి అభిమానులను విజయవాడ వన్ వే రోడ్డులో పోలీసులు అడ్డుకోవడంతో కోపోద్రోక్తులైన అభిమానులు కొడాలి నాని క్షమాపణలు చెప్పాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అభిమానుల ర్యాలీని పోలీసులు ముందుకు వెళ్ళనీయకపోవడంతో ఇరువర్గాల మధ్య భారీ తోపులాట జరిగింది. ఆందోళన అడ్డుకునే క్రమంలో చిరంజీవి యువత అధ్యక్షుడు కందుల రవి, జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ తోపాటు పలువురు అభిమానులను పోలీసులు అరెస్టు చేయడంతో, పోలీసు వాహనాలను ముందుకు వెళ్ళనీయకుండా అభిమానులు అడ్డంగా పడుకున్నారు. భారీగా చేరుకున్న అభిమానులను అదుపు చేయలేకపోయిన పోలీసులు, ముఖ్య నాయకులను అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.

## సైబర్ క్రైమ్, షీ టీంపై అవగాహన సదస్సులు అవసరం




**పెద్దపల్లి** సైబర్ క్రైమ్, షీ టీం పై అవగాహన సదస్సులు ఎంతో అవసరమని ఎస్సై మహేందర్ తెలిపారు. స్థానిక గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో ఎస్ఐ మహేందర్ ఆధ్వర్యంలో షీ టీం, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేందర్ మాట్లా డుతూ విద్యార్థులు నేటి యువత చాలామంది మొబైల్ ఫోన్ వాడుతున్నారని ఫేస్ బుక్, ట్విట్టర్, వాట్సాప్, ఇంస్టాగ్రామ్ మెసేజ్ చాటింగ్, ఫొటో షేర్ చేయడం జరుగుతుందని, వీటిని ఆసరాగా చేసుకొని అనేకమంది సైబర్ నేరగాళ్ళు ఫొటోల మార్ఫింగ్ చేయడం అనేకరకాలుగా మహిళలను ఫ్రెండ్షిప్ పేరుతో మోసం చేయడం వేధించడం ఎలా జరుగుతున్నాయో వివరించారు. వాటి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సమస్య ఎదురైనప్పుడు తమను సంప్రదించాలని, సైబర్ క్రైమ్ 100 డయల్ చేయాలని తెలిపారు. అలాగే షీ టీమ్ ఇంచార్జ్ శ్రీలత పోకిరిల నుండి ఎదురయ్యే సమస్యలను షీ టీం ద్వారా పరిష్కరించుకోవాలని షి టీం 1930 డయల్ చేసి పరిష్కరించుకోవచ్చని సూచనలు చేశారు. కళాశాల కరస్పాండెంట్ అల్లెం కి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకు లోను కాకూడదని ఎలాంటి మోసాలకు పాల్పడకూడదని మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జె.రవీందర్, లెక్చరర్లు పాల్గొన్నారు.

## భూముల క్రమబద్ధీకరణ

# రుసుం వసూలుకు కార్యాచరణ



**పెద్దపల్లి** ప్రభుత్వ ఉత్తర్వు 59 క్రింద భూముల క్రమబద్ధీకరణ కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి నిర్దేశించిన రుసుము వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని వీసి హాల్ లో జీఓ 59 భూముల క్రమబద్ధీకరణ, ఇంటి పట్టాల పంపి ణీ, గృహలక్ష్మి పథకం వంటి అంశాల పై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తో కలిసి తహసిల్దార్లతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారు లతో మాట్లాడుతూ మొదటి దశలో మన జిల్లాలో క్రమబద్ధీకరణ కోసం 664 మంది దరఖాస్తు దారులలో ఇప్పటివరకు 27 మంది మాత్రమే పూర్తిగా నిర్దేశించిన రుసుము చెల్లించి క్రమబద్ధీక రణ చేసుకున్నారని, 10 మంది వరకు మొదటి, రెండు విడతల చెల్లింపు చేశారని, 627 మంది దరఖాస్తు దారులు రుసుము చెల్లింపు ప్రక్రియ ప్రారంభించ లేదని, ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి నిర్దేశించిన రుసుము వసూలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 59 క్రింద రెండవ విడతలో వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని, ఆ సమయంలోనే రుసుము చెల్లింపు ప్రక్రియ గురించి లబ్ధిదారులకు వివరించాలని, అలాగే ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ 10 వరకు గృహలక్ష్మి పథకం క్రింద దరఖాస్తు స్వీకరించేందుకు ప్రభుత్వం గడువు నిర్దేశించిందని కలెక్టర్ తెలిపా రు. మండలాల పరిధిలోని ప్రజాప్రతి నిధులతో సమన్వయం చేసుకుంటూ గృహలక్ష్మి పథకం దరఖాస్తు అంశం విస్తృతంగా ప్రజలకు చేరేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. గృహలక్ష్మి పథకం క్రింద జిల్లాలో ప్రతి తహసిల్దార్ కార్యాల యం, మున్సిపల్ కార్యాలయం, కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖా స్తులు స్వీకరించాలని తెలిపారు. పాలకుర్తి మండలంలోని ఎసాల తక్కలపల్లి, మంథని మండలంలోని ఏక్లాస్ పూర్, సుల్తానాబాద్ మండలంలోని రెబ్బదేవపల్లి, శ్రీరాంపూర్ మండలం లోని తారుపల్లి గ్రామాల్లో బలహీనవర్గా లకు ఇంటి స్థలాల పంపిణీ కోసం 11 ఎకరాల భూమి అందుబాటులో ఉందని, వీటిని 442 ప్లాట్లుగా విభజించామని, 132 ప్లాట్ల ఇంటి పట్టాలను లబ్దిదారులకు పంపిణీ చేశామని, పెండింగ్ లో ఉన్న ఇంటి పట్టాల పంపిణీ కోసం బలహీన వర్గాల నుంచి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పంపిణీ పూర్తయ్యే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి మధుమోహన్, కలెక్టరెట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ – సెక్షన్ సూపరిం టెండెంట్ పుష్పలత, తహసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ సింహాల దినోత్సవం

సింహం ఎక్కువగా అటవీ ప్రాంతంలోని మైదానాలలో నివసిస్తుంది. వీటి పొడవు 5 – 8 అడుగులు, బరువు 150 – 250 కిలోల వరకు ఉంటుంది. మగ సింహం జూలును కలిగి ఉంటుంది. మంచిగా పెరిగిన మగసింహం బరువు 150 నుండి 259 కేజీల దాకా ఉంటుంది. సింహం యొక్క గర్జన 8 కి.మీ. దాకా వినబడుతుందట. సింహం తోక కి ఉన్న కుచ్చుల పైగల భాగంలో ఉన్న నల్ల చారలని బట్టి సింహం వయసుని లెక్కిస్తారు. సింహాలు చక్కగా ఈదగలవు.పులికి సింహానికి దగ్గరి బంధుత్వం కూడా ఉంది. కాని, పులుల మాదిరిగా సింహాలు ఒంటరిగా ఉండవు. ఒక్కో సమూహంలో 5 నుంచి 16 దాకా కలిసి ఉంటూ జంతువులను వేటాడుతుంటాయి. సింహాలు రోజులో 20 గంటలు విశ్రాంతి తీసుకొంటూ... వాతావరణం బాగుందనుకున్నప్పుడు ఓ నాలుగు గంటలు... అది కూడా రాత్రులే ఎక్కువగా వేటాడుతుంటాయి. వీటి ఆహారం జింకలు, కంచర గాడిదలు, అడవి పందులు, అడవి దున్నలు. ఆడ సింహాలే ఎక్కువగా వేటాడుతుంటాయి.ఆసియా ఖండంలోని సింహాలు ఆఫ్రికా ఖండంలోని వాటితో పోల్చితే తక్కువ బరువు కలిగి ఉంటాయి. సింహాలకు వాటి పైనున్న చర్మాలని తొలగించితే గుర్తు పట్టడం కూడా కష్టమే. అందుకే వేటగాళ్ళు వాటి చర్మం కోసం, సర్కస్‌లలో ఆడించడానికి ఎక్కువగా వేటాడటం వల్ల అంతరించిపోతున్నాయని జంతు ప్రేమికుల అభిప్రాయం. ఇప్పుడు ఆఫ్రికా ఖండంలో ఎక్కువ సింహాలున్నాయి. భారతదేశంలో గుజరాత్ లోని గిర్ అభయారణ్యంలోనే ఇప్పుడు సింహాలు కనబడుతుంటాయి. కాని ఆసియా ఖండంలో అవి అంతరించే దశకు చేరుకున్నాయి.

# నా హత్యకు ప్లాన్ చేశారు

అమరావతి (ప్రశ్న న్యూస్) పుంగనూరు దాడుల ఘటనపై టీడీపీ అధినేత చంద్రబాబు మరోసారి స్పందించారు. తన హత్యకు ప్లాన్ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై సీబీఐ విచారణ చేయించాలని, తనను చంపడానికి ఎవరు ప్లాన్ చేస్తున్నారో విచారణలో తేల్చాలని డిమాండ్ చేశారు. తనపైనే హత్యాయత్నం కేసు పెట్టారని, ఇదెక్కడి దుర్మార్గమో తనకు అర్థం కావడం లేదన్నారు. సైకో సీఎం ఆదేశాల ప్రకారమే తనను తిరగనీయకుండా చేద్దామనుకున్నారని ఆరోపించారు. ప్రజల తరపున పోరాడుతుంటే తనపైనే కేసులు పెడుతున్నారని విమర్శించారు. పుంగనూరు దాడి వ్యవహారంపై మాట్లాడేందుకు విజయనగరంలో చంద్రబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తనపై జరిగిన రాళ్ల దాడి, టీడీపీ నేతలు, కార్యకర్తలపై జరిగిన దాడులకు సంబంధించిన దృశ్యాల వీడియోలను స్క్రీన్‌పై చూపించారు. అనంతరం మాట్లాడుతూ అంగళ్లుకు తాను వెళ్లేముందు వైసీపీ నేతలు పెద్ద ఎత్తున గుమిగూడారని, తనపైనే దాడికి కుట్ర పన్నితే పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారాని ఆరోపించారు. ప్రాజెక్టులకు వ్యతిరేకంగా మాట్లాడితే కేసులు పెడతారా? అంటూ ప్రశ్నించారు. తనపై ఎన్ఎస్‌జీ, మీడియా, ప్రజల సాక్షిగా దాడి జరిగిందని, చాలాసార్లు దాడికి ప్రయత్నించారని అన్నారు.

రాష్ట్రంలో అందరిపైనా కేసులు పెట్టారని, మీడియాకు, రాజకీయ నాయకులకు రక్షణ లేదని చంద్రబాబు ఆరోపించారు. చిరంజీవి చిన్న మాట అంటే ఎదురుదాడి చేస్తున్నారని, అధికారమనే పిచ్చిరాయి చేతిలో పెట్టుకుని దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చేశారు. ఇంత ఘోరంగా వ్యవహరించి తనపైనే కేసు పెట్టారని, పోలీస్ అధికారులను వారికి అనుకూలంగా మార్చుకుంటున్నారన్నారు. తనపైనే హత్యాయత్నం చేసి హత్యాయత్నం కేసు పెట్టారన్నారు. తనపై జరిగిన దాడి ఘటనపై సీబీఐ విచారణ కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీతో పాటు రాజ్యాంగ పెద్దలకు లేఖలు రాస్తానని తెలిపారు. దోషులను ప్రజాక్షేత్రంలో నిలబెట్టే వరకు వదిలిపెట్టనని చెప్పారు. న్యాయపరంగా పోరాడుతూనే వైసీపీ తప్పిదాలను ఎండగడతానని చంద్రబాబు స్పష్టం చేశారు. మమ్మల్ని అందరినీ చంపేసి మీరు రాజకీయం చేద్దామనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. తాను పుంగనూరుకు వెళ్లలేదని, నేరుగా హంద్రీనివా వెళుతున్నానని చెప్పానన్నారు. ప్రతిపక్ష నేతలను అంతం చేసి రాజకీయాలు చేద్దామనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. కాగా అన్నమయ్య జిల్లా అంగళ్లు ఘటనలో చంద్రబాబుతో పాటు టీడీపీ నేతలు, కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లో పలువురు టీడీపీ కార్యకర్తలపై ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు. ఏ1గా చంద్రబాబు, ఏ2గా దేవినేని ఉమ, ఏ3గా అమర్‌నాథ్, ఏ4గా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డితో పాటు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిపై కేసు నమోదు చేశారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో హైఅలర్ట్

తెలిపారు. ప్రతీరోజు సుమారు 5 వేల మంది స్టూడెంట్స్ విదేశాలకు వెళ్తున్నారని పేర్కొన్నారు. స్టూడెంట్స్‌కి సెండ్ ఆఫ్ ఇవ్వడానికి పేరెంట్స్, రిలేటివ్స్, ఫ్రెండ్స్ ఎక్కువ సంఖ్యలో వస్తున్నారన్నారు. విదేశాల్లో ఉన్నత చదువుల కోసం వెళ్లే స్టూడెంట్స్ ఈ నెలలోనే వెళ్తున్నారని వెల్లడించారు. వాళ్లకు సెండ్‌ఆఫ్ ఇచ్చేందుకు చాలామంది వస్తుండడంతో ఇతర ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఒక్కో స్టూడెంట్‌కు సెండ్ ఆఫ్ ఇవ్వడానికి 30 నుంచి 50 మంది వస్తున్నారని చెప్పుకొచ్చారు. గత పదిరోజులుగా రోజుకి లక్ష మంది ఎయిర్‌పోర్టుకి వస్తున్నారని నారాయణ రెడ్డి తెలిపారు. ఎయిర్‌పోర్టుకు వచ్చేవారంతా పర్సనల్ వెహికిల్స్‌లో రావడం వల్ల ట్రాఫిక్, పార్కింగ్‌కి ఇబ్బంది అవుతుందన్నారు. రోజుకు అన్ని కలిపి 70 వేలకు పైగా కార్లు ఎయిర్‌పోర్ట్‌కి వస్తున్నాయన్నారు. ఇండిపెండెన్స్ డే సందర్భంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు ఎయిర్‌పోర్ట్‌లో హై అలెర్ట్ ఉంటుందని ప్రకటించారు. ఎయిర్‌పోర్టులో ఆంక్షలు ఉంటాయి కాబట్టి సెండ్ ఆఫ్ కోసం వచ్చే పేరెంట్స్ రావద్దని సూచించారు.

# లక్ష్యం ఢిల్లీ పీఠమే

ప్రసంగిస్తున్నప్పుడు చెప్పారు. తెలంగాణ , మహారాష్ట్రతో కలిపితే అరవైకి పైగా సీట్లు ఉంటాయని వాటిలో గెలిస్తే కేంద్రం మెడలు వంచవచ్చని స్పష్టం చేశారు.

### బీఆర్ఎస్‌కు పూర్తి మెజార్టీ కాదు, చక్రం తిప్పే సీట్లు చాలు

65 ఎంపీ స్థానాలు గెలిస్తే కేంద్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని సీఎం కేసీఆర్ ప్లాన్ బీ అమలు చేస్తున్నారు. మహారాష్ట్రలో 48 స్థానాలు, తెలంగాణలో 17 సీట్లలలో విజయం సాధిస్తే బీఆర్ఎస్ చక్రం తిప్పొచ్చని అంచనా వేస్తున్నారు. బీఆర్ఎస్‌కు చెందిన 65 మంది ఎంపీల మద్దతు లేకుండా కేంద్రంలో ఏ ప్రభుత్వమూ రాదని అంటున్నారు. అందుకే కేసీఆర్ పక్కా ప్రణాళికతో మహారాష్ట్రలో పార్టీని విస్తరిస్తున్నారని చెబుతున్నారు. మహారాష్ట్రను బీజేపీ, కాంగ్రెస్, శివసేన మార్చలేకపోయాయని చెప్పారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తే మహారాష్ట్రను ప్రపంచం అబ్బురపడేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. మహారాష్ట్రలో అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ఇంటింటికీ నల్లా నీరు ఇస్తామని కేసీఆర్ ప్రకటించారు.

### ప్రధాని పదవి ఇచ్చే కూటమికే కేసీఆర్ మద్దతు ఉంటుందా.?

కేంద్రంలోహంగ వస్తే సంకీర్ణ రాజకీయంలో ఎవరు ప్రధానమంత్రి అవుతారో ఎవరికి అదృష్టం పడుతుందో అంచనా వేయడం కష్టం. చక్రం తిప్పే వారిదే రాజ్యం అవుతుంది. గుజ్రాల్, దేవేగౌడ అలాగే ప్రధానమంత్రులు అయ్యారు. కేసీఆర్ కూడా అదే వ్యూహంతో ఉన్నారు. హంగ్ వచ్చి బీఆర్ఎస్ పార్టీ యాభైకి పైగా స్థానాలు దక్కించుకుంటే బీజేపీని అధికారంలోకి రానివ్వకుండా కాంగ్రెస్, కాంగ్రెస్ ను అధికారంలోకి రానివ్వకుండా బీజేపీ పోటీ పడి తమ పార్టీకి మద్దతిస్తాయని కేసీఆర్ నమ్మకం. అందుకే కష్టపడి దేశమంతా గెలిచే బదులు ఒక్క మహారాష్ట్ర గెలిస్తే చాలని కేసీఆర్ అనుకుంటున్నట్లుగా చెప్పవచ్చు.

# అందుకే శరద్ పవార్ ప్రధాని కాలేదు

శరద్ పవార్, ప్రణబ్ ముఖర్జీ వంటి చాలా మంది ప్రతిభావంతులను ప్రోత్సహించలేదని అన్నారు. ఎన్డీయే కూటమిలో తమ మిత్రపక్షాలే ముఖ్యమని, అందరూ కలిసి మెలిసి జీవిస్తారని, గౌరవం లభిస్తుందని ప్రధాని ఉద్ఘాటించారు. బీజేపీకి కాంగ్రెస్‌లా అహంకారం లేదని, వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో కూటమి గెలుస్తుందని ఆయన తేల్చిచెప్పారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి (74)తో పోలిస్తే జెడి(యు) (జనతాదళ్ (యునైటెడ్)) కి తక్కువ సీట్లు (43) వచ్చినప్పటికీ నితీష్ కుమార్ ముఖ్యమంత్రి అయ్యారని ప్రధాని మోదీ అన్నారు. శివసేనకు చెందిన ఉద్ధవ్ ఠాక్రే వర్గాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడుతూ బీజేపీ తమతో పొత్తు తెంచుకోలేదని అన్నారు. "వారు కారణం లేకుండా వివాదాలు సృష్టించారు అయినా సహించాం ఒక్కోసారి మేం పుచ్చుకున్నాం ఓ వైపు అధికారంలో ఉండాలంటూ మరోవైపు విమర్శల పాలవుతున్నారు ఈ రెండూ కలిసి ఎలా సాగుతాయి? ' అని ప్రశ్నించారు. గత నెలలో ఎన్‌సిపి నిలువునా చీలిపోయిన తర్వాత ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. అజిత్ పవార్, మరో ఎనిమిది మంది పార్టీ ఎమ్మెల్యేలు ఏక్నాథ్ షిండే నేతృత్వంలోని మహారాష్ట్ర ప్రభుత్వంలో చేరారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా అజిత్ పవార్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నెల ప్రారంభంలో శరద్ పవార్ పూణేలో తిలక్ జాతీయ అవార్డు వేడుకలో ప్రధాని మోదీతో వేదికను పంచుకున్నారు.

# కేటీఆర్ ఆన్ ఫైర్

ఆరోపించారు. వాళ్లు నోరు తెరవాలన్నా తెరిచిన నోరు మూయాలన్నా కూడా మళ్లీ ఢిల్లీకే పోవాలంటూ తీవ్ర స్థాయిలో ఎద్దేవా చేశారు.ఎన్నికల్లో సీటు కావాలన్నా గాంధీ భవన్ గేటు దాటాలన్నా ఢిల్లీకే పోవాలంటూ కేటీఆర్ తనదైన శైలిలో కామెంట్లు చేశారు. ఒక రోడ్డు వేయాలన్నా అదే రోడ్డు మీద కాంగ్రెస్, బీజేపీ నేతలు తన్నుకున్నా ఆ పంచాయితీ కూడా ఢిల్లీకే పోవాలంటూ సెటైర్లు వేశారు. ఈ పార్టీలకు చెందిన నేతలు నలుగురు కలిసి ఒక దగ్గర కూర్చోలేరు కానీ కేసీఆర్‌ను ఓడగొడతామని సవాళ్లు చేస్తున్నారంటూ మండిపడ్డారు. వచ్చే ఎన్నికలు ఢిల్లీకి బానిసలైనా కాంగ్రెస్, బీజేపీ నేతలకు తెలంగాణ ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న పోటీ అంటూ అభివర్ణించారు కేటీఆర్. పౌరుషం ఉన్న తెలంగాణ బిడ్డలు ఈ ఢిల్లీ గద్దలను తరిమికొట్టాలని సూచించారు. మరోవైపు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై కూడా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి నికార్సయిన తెలంగాణవాది కాదని తెలంగాణకు పట్టిన వ్యాధి అంటూ సెటైర్లు విసిరారు. ఉద్యమకారులపైకి రైఫిల్ తీసుకెళ్లిన రైఫిల్ రెడ్డి అంటూ వ్యంగ్యాస్త్రాలు ఎక్కు పెట్టారు

# విభజించి పాలిస్తున్నారు..

వచ్చి ప్రధాని మోదీ క్షమాపణ చెప్పి ఉంటే ఆయనకు గౌరవం పెరిగి ఉండేంది. ఆదివాసీల పట్ల, గిరిజనుల పట్ల ప్రధాని మోదీకి ఉన్న చులకన భావంతోనే ఈ సభలోకి రాలేదు. ఆదివాసీలను గౌరవించలేదు. ప్రధాని మోదీ మీద, మంత్రి మండలి మీద దేశ ప్రజలకు విశ్వాసం పోయింది. మణిపూర్‌తో పాటు గిరిజన ప్రాంతాలలో మొదటి నుంచి జాతులు, మతాలు, భాషల మధ్య బ్రిటీష్ వారు విభజించు, పాలించు సిద్ధాంతాన్ని తీసుకొచ్చారు.ఆ విధానాన్ని బ్రిటీష్ జనతా పార్టీ అంటే బీజేపీ ఈరోజు మణిపూర్‌లో ఫాలో అవుతుంది. కుకీల, మైయితీల, నాగాల మధ్య వైరం పెట్టి అక్కడ రాష్ట్రంలో, ఇక్కడ దేశంలో అధికారాన్ని పదిలం చేసుకుంది. దేశంలో విభజించు పాలించు అనే విధానాన్ని కొనసాగించడాన్ని కాంగ్రెస్ పార్టీ, ఇండియా టీమ్ సంపూర్ణంగా వ్యతిరేకిస్తోంది. మణిపూర్ మండిపోతుంటే, ఆడబిడ్డలు కాలిపోతుంటే, తలలు తెగిపడుతుంటే, రక్తం ఏరులైపారులుతుంటేప్రధాని, హోం మంత్రి అక్కడికి వెళ్లి శాంతిభద్రతల రక్షించాల్సింది పోయి కర్ణాటకలో ఎన్నికల ప్రచారంలో ఉన్నారు. రాముడిని, భజరంగబలిని రాజకీయాలకు వాడుకుందామని చేసిన మత ప్రయత్నాలను కర్ణాటక ప్రజలు తిసర్కించారు. కర్ణాటక ప్రజల తీర్పు దేశానికి ఒక దిక్సూచి. మణిపూర్‌లో హింస జరుగుతున్నప్పటికీ ఎన్నికల్లో ప్రయోజనమే ఈ ప్రభుత్వానికి ముఖ్యం. ఎన్డీఏ అంటే నేషన్ డివైడ్ అలియెన్స్. ప్రధాని మోదీ సభలోకి వచ్చి మణిపూర్ ప్రజల దుఖాన్ని తగ్గించే ప్రయత్నం చేసి ఉంటే ఆయన గౌరవం పెరిగేది. మణిపూర్ ప్రజలకు విశ్వాసం కల్పించేలా సభలోకి వచ్చి బాధ్యతను నిర్వహించేలా ప్రధానిని ఆదేశించమని స్పీకర్‌గా మిమ్మల్ని కోరుతున్నాను" అని రేవంత్ రెడ్డి అన్నారు.

# విశాఖ వారాహి యాత్రకు పలు ఆంక్షలు

వాహనాలు ఏర్పాటు చేయడం వల్ల వాహన శ్రేణి సాఫీగా సాగడం లేదని, పవన్ కళ్యాణ్ భద్రతకు భగం వాటిల్లకుండా వారాహి విజయ యాత్రకు విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది. భద్రతా కారణాలను పార్టీ శ్రేణులు, అభిమానులు దృష్టిలో పెట్టుకోవాలని సూచించింది.మూడో విడత వారాహి యాత్ర 19వ తేదీ వరకు కొనసాగే అవకాశముంది. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జనసేన ప్రకటించింది. ఏపీ ప్రభుత్వంపై చిరంజీవి చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగుతున్న వేళ పవన్ వారాహి యాత్ర కీలకంగా మారింది. ఈ యాత్రపై చిరంజీవి వ్యాఖ్యలపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలకు పవన్ కౌంటర్ ఇచ్చే అవకాశముంది. గత రెండు విడతల యాత్రను మించి మూడో విడత యాత్రను సక్సెస్ చేయాలని జనసేన భావిస్తోంది. యాత్రను పర్య వేక్షించేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ యాత్రలో పవన్ కల్యాణ్ విశాఖలో జరుగుతున్న భూకబ్జాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలనలు చేపడతారని జనసేన వర్గాలు చెబుతున్నాయి. పర్యావరణానికి నష్టం కలిగించేలా ధ్వంసం చేసిన ప్రాంతాలను కూడా పవన్ కల్యాణ్ సందర్శించనున్నారని జనసేన వర్గాలు తెలిపాయి. మరి ఈ సందర్శనలు జరుగుతాయా.? లేదా ఏమన్నా మార్పులు ఉండనున్నాయా అనే దానిపై జనసేన ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు.

**విశాఖ వారాహి యాత్రకు పలు ఆంక్షలు**

**పవన్‌ను అభివాదాలు కూడా చేయవద్దన్న పోలీసులు**

అమరావతి (ప్రశ్న న్యూస్) శాఖలో జనసేన వారాహి యాత్రపై పోలసులు పలు రకాల ఆంక్షలు పెట్టారు. నేటి నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేపడుతున్నారు. ఈ సందర్భంగా పోలీసులు పలురకాల ఆంక్షలతో అనుమతి ఇచ్చారు. పలు నిబంధనలు విధించారు. కొన్ని షరుతలతో విశాఖలో యాత్రకు అనుమతులు జారీ చేశారు. ఎలాంటి ర్యాలీలు నిర్వహించకూడదని, ఎయిర్‌పోర్ట్ నుంచి ర్యాలీగా రావొద్దని కండీషన్ విధించారు. ఇక వాహనం పైనుంచి అభిమానులకు అభివాదాలు చేయవద్దని షరతు పెట్టారు. జగదాంబ జంక్షన్‌లో బహిరంగ సభకు పోలీసులు అనుమతి మంజూరు చేశారు. భవనాలపైకి కార్యకర్తలు, అభిమానులు ఎక్కకుండా చూసే బాధ్యత జనసేనదేనని, ఉల్లంఘటనలు జరిగితే అనుమతి తీసుకున్నవారిదే బాధ్యత అని పోలీసులు స్పష్టం చేశారు. పోలీసులు విధించిన ఆంక్షలపై జనసేనికులు మండిపడుతున్నారు. పోలీసుల షరతులపై జనసేన పార్టీ ట్విట్టర్‌లో స్పందించింది. ర్యాలీలో లేదా సభా వేదిక వద్ద క్రేన్లతో గజమాలలు వేయడం లాంటివి చేయవద్దని, భద్రతకు సహకరించాలని కోరింది. వ్యక్తిగత భద్రతాపరమైన నిబంధనలను జనసేనికులు పాటించాలని జనసేన ప్రకటన విడుదల చేసింది. క్రేన్లతో భారీ దండలు, గజమాలలు లాంటివి వేయవద్దని సూచించింది. యాత్ర మార్గంలో క్రేన్లు, వాహనాలు ఏర్పాటు చేయడం వల్ల వాహన శ్రేణి సాఫీగా సాగడం లేదని, పవన్ కళ్యాణ్ భద్రతకు భగం వాటిల్లకుండా వారాహి విజయ యాత్రకు విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది. భద్రతా కారణాలను పార్టీ శ్రేణులు, అభిమానులు దృష్టిలో పెట్టుకోవాలని సూచించిందిమూడో విడత వారాహి యాత్ర 19వ తేదీ వరకు కొనసాగే అవకాశముంది. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జనసేన ప్రకటించింది. ఏపీ ప్రభుత్వంపై చిరంజీవి చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగుతున్న వేళ పవన్ వారాహి యాత్ర కీలకంగా మారింది. ఈ యాత్రపై చిరంజీవి వ్యాఖ్యలపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలకు పవన్ కౌంటర్ ఇచ్చే అవకాశముంది. గత రెండు విడతల యాత్రను మించి మూడో విడత యాత్రను సక్సెస్ చేయాలని జనసేన భావిస్తోంది. యాత్రను పర్య వేక్షించేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ యాత్రలో పవన్ కల్యాణ్ విశాఖలో జరుగుతున్న భూకబ్జాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలనలు చేపడతారని జనసేన వర్గాలు చెబుతున్నాయి. పర్యావరణానికి నష్టం కలిగించేలా ధ్వంసం చేసిన ప్రాంతాలను కూడా పవన్ కల్యాణ్ సందర్శించనున్నారని జనసేన వర్గాలు తెలిపాయి. మరి ఈ సందర్శనలు జరుగుతాయా.? లేదా ఏమన్నా మార్పులు ఉండనున్నాయా అనే దానిపై జనసేన ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు.

# విలాసవంతమైన ఇళ్లు కొనుగోలులో హైదరాబాద్ టాప్

శాతం పెరిగాయని స్థిరాస్తి సేవల సంస్థ అనరాక్ వెల్లడించింది. 40 లక్షల లోపు ఇళ్లు, ఫ్లాట్ ధరలు 15 శాతం పెరిగాయని చెప్పింది. అలాగే 40 లక్షల రూపాయల నుంచి రూ.1.5 కోట్ల వరకు ఉన్న మధ్యశ్రేణి ప్రీమియం విభాగాల్లో ధరల పెరుగుదల సగటున 18 శాతం ఉందని తెలిపింది. 2018లో ఏడు నగరాల్లో విలాసవంతమైన ఇళ్ల ధర చదరపు అడుగుకు సగటు రూ.12,400గా ఉందని ఇప్పుడు రూ.15,350కి పెరిగిందని మంగళవారం విడుదల చేసిన నివేదికలో సంస్థ పేర్కొంది. అందుబాటు ధర ఇళ్ల చదరపు అడుగు ధర 2018లో రూ.3,750 ఉండగా.. ప్రస్తుతం రూ.4,310గా ఉందని తెలిపింది. అలాగే మధ్య, ప్రీమియం ఇళ్ల విభాగంలో ఐదేళ్ల క్రితం చదరపు అడుగు సగటు ధర రూ.6,050 కాగా ఇప్పుడు రూ.7,120కి చేరిందన్నారు. ఐదేళ్ల క్రితం విలాసవంతమైన ఇళ్ల చదరపు అడుగు సగటు ధర రూ.7,450 నుంచి 10,580కి పెరిగాయి. అయితే మొదటి ఏడు నగరాల్లో 2018లో చదరపు అడుగులకు 12,400 నుంచి 15,350కి అంటే 24 శాతం పెరిగింది. నగరాల వారీగా చూస్తే రూ.1.5 కోట్లు, ఆపై విలువ ఉన్న ఇళ్ల ధరలు 2018 నుంచి ఇప్పటి వరకు హైదరాబాద్ లో 42 శాతం పెరిగాయని చెప్పింది. ఢిల్లీలో 22 శాతం, కోల్ కతాలో 12 శాతం, ముంబయిలో 27 శాతం, పుణేలో 19 శాతం, చెన్నైలో 15 శాతం, బెంగళూరులో 27 శాతం చొప్పున పెరిగాయి. అలాగే రూ.40 లక్షల నుంచి 1.5 కోట్ల మధ్య ఉన్న ఇళ్ల ధరలు హైదరాబాద్ లో సగటున 23 శాతం పెరిగినట్లు నివేదిక వెల్లడించింది. మరోవైపు విలాసవంతమైన కేటగిరీలో 27 శాతం సగటు ధరల పెరుగుదలతో హైదరాబాద్ తర్వాత బెంగళూరు, ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ రెండవ స్థానంలో ఉంది. హైదరాబాద్ ఇప్పటికే ఇతర రియల్ ఎస్టేట్ చార్ట్ లతో పోలిస్తే అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తోందని ఇక్కడ విలాసవంతమైన ఇళ్ల కొనుగోలు కోసం ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది.

### నియోపోలిస్ ఫేజ్-2 భూముల రికార్డు వేలం.. ఎకరం రూ.72 కోట్లు

హైదరాబాద్ శివారులోని కోకాపేటని యోపాలిస్ భూముల వేలం సర్కార్ కు కాసుల వర్షం కురిపిస్తోంది. గతేడాది కంటే ఈ సారి వేలంలోరికార్డు స్థాయి ధరకు ప్లాట్లు అమ్ముడుపోయాయి. అత్యధికంగా ఎకరం 72 కోట్లు పలకగా అతి తక్కువగా 51.75 కోట్లు అమ్ముడుపోయింది. మొత్తంగా నాలు ప్లాట్లకు రూ. 1532.5 కోట్లు పలికింది. కోకాపేటలో ఉన్న 45.33 ఎకరాల్లో ఉన్న 7 ప్లాట్లకు హెచ్ఎండీ వేలం నిర్వహించింది. ఇంకా మూడు ప్లాట్లను వేలం వేయనుంది. ఈ వేలం ద్వారా దాదాపు రూ. 2500 కోట్లు రాబట్టాలని అధికారులు అంచనా వేస్తున్నారు. 2021లో ఇదే ఏరియాలో వేలం నిర్వహించగా కనిష్టంగా ఎకరా రూ. 31 కోట్లు ,గరిష్టంగా రూ. 60 కోట్లు పలికింది.

# ఘనంగా ఆదివాసీ దినోత్సవం

**ఆసిఫాబాద్** మండలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ సంఘాల ఆ ధ్వర్యంలో నిర్వహించిన ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని ఈ సందర్భంగా కొమురం భీం, కోటా భీంరావు,గేడాం రామారావు. విగ్రహాలు పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆదివాసీ జెండా ఎగురవేశారు. సిర్పూర్(యు), లింగాపూర్ మండలంలోని అయా గ్రామాలల్లో బుధవారం ఆదివాసీ దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ గ్రామాలల్లో జెండా ఎగరవేశారు.లింగాపూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆత్రం అనిల్కుమార్లు కుడిమెత విశ్వనాధారావు లుమాట్లాడాతు ప్రభుత్వ పథకాలు సద్వినియోగంకావలంటే అందరు చదువుకోవాలన్నారు.చదువుతోనే సమాజఅభివృద్ధి ముడిపడి ఉందన్నారు. హాక్కుల సాధన కోసం పోరటలు చే యవాల్సిన అవసరం ఉందన్నారు. కురంభీంను స్పూర్తిగా తీసుకుని ముందుకుసాగవాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రేస్పార్టి ఎస్టీసెల్ జిల్లా చైర్మన్ కుద్మేత విశ్వనాథ్రావు, ఆదివాసీ దినోత్సరం సందర్భంగా ఆదివాసీలకు ప్రత్యేక స్వయం పాలన రాష్ట్రం ఏర్పాటు చేయాలన్నారు. ఆదివాసీ చ ట్టాలను సంస్కృతిని పాఠ్యాంశాల్లో చేర్చాలి ఆదివాసీ చట్టాలు జీవోలు పటిష్టంగా అమలు చేయా లి. మణిపూర్ లో ఆదివాసి మహిళా పై దాడులు చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వేరే కులాలను చేర్పిస్తే ఉద్యమాలు చేస్తామన్నారు.ఈకార్యక్రమంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శేషరావు ,ఉపాధ్యాయుడు ఆత్రం ఆందర్రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోడసం ధర్మరావు. లింగాపూర్ బిఆర్ఎస్ నాయుకుడు ఆడే లక్యానాయక్, రమేష్. తదితరులుపాల్గోన్నారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ కాంగ్రెస్ పార్టీలో మరోసారి ఆధిపత్య పోరు రాజుకుంది. ఉన్నదే కొంత మంది అంటే వాళ్లలో వాళ్లే టికెట్ నాకంటే నాకు అంటూ కొట్టుకుంటున్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. నియోజకవర్గంలోని రహమత్‌నగర్‌లో అజారుద్దీన్ వర్గం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈసారి జూబ్లీహిల్స్ టికెట్ తనకేనంటూ చెప్పుకొచ్చారు. ఈ సమావేశానికి సంబంధించిన సమాచారం అందుకున్న పీజేఆర్ కుమారుడు విష్ణువర్దన్ రెడ్డి వర్గానికి చెందిన కార్యకర్తలు అక్కడి వచ్చి గొడవకు దిగారు. విష్ణువర్దన్ రెడ్డికి చెందిన నియోజకవర్గంలో సమావేశం పెట్టి కనీసం ఆయనకు సమాచారం ఇవ్వకపోవటంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరు వర్గాల కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. వెంటనే అక్కడే ఉన్న పోలీసులు ఇరు వర్గాలను అక్కడి నుంచి చెదరగొట్టారు.ఇదిలా ఉంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున విష్ణువర్దన్ రెడ్డి బరిలో నిలిచారు. అయితే మాగంటి గోపినాథ్ చేతిలో ఓడిపోయారు. కాగా అప్పటి నుంచి పార్టీలో యాక్టివ్‌గా లేకుండా ఉన్నారా అంటే ఉన్నారన్న చందంగా ఉంటున్నారని పార్టీ శ్రేణులు మాట్లాడుకుంటున్నారు. తనకు పార్టీ సరైన గుర్తింపు ఇవ్వటం లేదన్న అసంతృప్తితో ఉన్నారని ఆ మధ్య వార్తలు కూడా వచ్చాయి. పార్టీలో తాను కూడా ఉన్నానని గుర్తుచేసేందుకు పెద్దలందరినీ పిలిచి ఆ మధ్య గట్టిగా దావత్ కూడా ఇచ్చారు. ఆ దావత్‌కు రేవంత్ రెడ్డి హాజరుకాకపోగా స్పెషల్‌గా మరోసారి భేటీ అయ్యారు. ఏదో ఒక మంది స్థానం కల్పిస్తామని రేవంత్ రెడ్డి గట్టిగానే మాటిచ్చినా ఇప్పటివరకు ఎలాంటి పదవి కట్టబెట్టకపోవటం గమనార్హం.ఇదిలా ఉంటే అజారుద్దీన్ 2009లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ ఏడాదిలో ఆయన యూపీలోని మోరాదాబాద్ ఎంపీగా పోటీ చేసి గెలిచారు కూడా. ఆ తర్వాత 2019లో సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేయాలని ఆశించినా అధిష్ఠానం టికెట్ ఇవ్వలేదు. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు అజారుద్దీన్. ఈసారి ఎలాగైనా అసెంబ్లీ స్థానం నుంచి బరిలో దిగాలని భావిస్తోన్న అజారుద్దీన్ అందుకు జూబ్లీహిల్స్ అయితేనే కరెక్ట్ అని యోచిస్తున్నట్టు సమాచారం. ఇక అజారుద్దీన్‌కు టికెట్ ఇస్తే ఇక పీజేఆర్ కొడుకు విష్ణువర్దన్‌కు నాయకత్వం మొండి చెయ్యి ఇచ్చినట్టేనని ప్రచారం సాగుతోంది.

# తెలంగాణలో 3 కోట్లకు చేరిన ఓటర్లు

తెలంగాణలో త్వరలో ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ప్రజలు తమ ఓటు హక్కును నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం అదనపు అవకాశాన్ని కల్పిస్తోంది. ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 19 వరకు ఓటర్ల జాబితాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. ఆ తరువాత ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే సెప్టెంబర్ 28 నుంచి అభ్యంతరాలు, దరఖాస్తులను పరిశీలించి అక్టోబర్ 4 న ఓటర్ల తుది జాబితాను ప్రకటిస్తారు. ఎన్నికల కమిషన్ వివరాల ప్రకారం.. రాష్ట్రంలో అత్యధిక ఓటర్లు శేరిలింగంపల్లి (6,44,072 ఓటర్లు) నియోజకవర్గంలో ఉండగా.. అతి తక్కువ ఓటర్లు భద్రాచలం (1,42,813) నియోజకవర్గంలో ఉన్నారు.

### ఓవరాల్‌గా తెలంగాణలో ఓటర్ల వివరాలు ఇలా

2023 జనవరి వరకు రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 2 కోట్ల 99 లక్షల 77 వేల 6 వందల 59 మంది (2,99,77,659) ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 1 కోటి 50 లక్షల 50 వేల 4 వందల 64 మంది (1,50,50,464) కాగా, మహిళా ఓటర్లు 1 కోటి 49 లక్షల 25 వేల 243 మంది (1,49,25,243) ఉన్నారు. యువ ఓటర్లలో పురుషులు 64 లక్షల 89 వేల 5 వందల 2 (64,89,502 మంది) కాగా, యువ ఓటర్లలో మహిళలు 63 లక్షల 93 వేల 7 వందల 3 (63,93,703 మంది) ఉన్నారు. 18 నుంచి 39 ఏళ్ల వయసున్న వారు 1 కోటి 28 లక్షల 83 వేల 2 వందల 5 (1,28,83,205) మంది ఉన్నారని ఎన్నికల కమిషన్ పేర్కొంది.

### 2023 జనవరి నాటికి అత్యధికంగా ఓటర్లు ఉన్న నియోజకవర్గాలు ఏవంటే

1. శేరిలింగంపల్లి- 6,44.072
2. కుత్బుల్లాపూర్- 6,12,700
3. మేడ్చల్- 5,53,785
4. ఎల్బీనగర్- 5,34,742
5. రాజేంద్రనగర్- 4,97,937

### అతి తక్కువ ఓటర్లు ఉన్న నియోజకవర్గాలు

1. భద్రాచలం- 1,42,813
2. అశ్వారావుపేట- 1,49,322
3. బెల్లంపల్లి- 1,61,249
4. చెన్నూరు- 1,76,455
5. బాన్సువాడ- 1,82,492

# మరోసారి చెబుతున్నా, ఎవరూ మిస్ కాకూడదు

ఈ కార్యక్రమం చేస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ త్రైమాసికంలో పెళ్లిళ్లు చేసుకున్న అర్హులకు, 2023 జనవరి నుంచి మార్చి వరకు వివాహాలై వారిలో కూడా ఏ కారణం చేతైనా పథకం అందనివారు ఎవరైనా ఉంటే వారిని కూడా దీంట్లో కలిపి వీరందరికీ ఈరోజు సాయం చేస్తున్నామని వివరించారు.ఇలా మొత్తంగా 18,883 జంటలకు సంబంధించి రూ.141 కోట్ల ఆర్థిక సాయం నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమం జరుగుతుందని సీఎం వెల్లడించారు. ఈ పథకం ద్వారా గతేడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు రెండు విడతల్లో ఇప్పటికే ఈ పథకాన్ని అమలు చేశామన్నారు. ఈరోజు మూడో విడత సాయం అందిస్తున్నామని చెప్పారు. నేటితో కలుపుకుంటే అక్షరాల రూ.267 కోట్లు ఆడపిల్లల చదువులను ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేసినట్టుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 35,551 మంది జంటలకు మేలు జరుగుతుందని వెల్లడించారు. ప్రతి ఏడాది నాలుగు విడతల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని..ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమం అమలవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధన వల్ల ప్రతి ఒక్కరూ డిగ్రీ వరకు చదివే పరిస్థితి రావాలి, పేదరికం నుంచి బయటపడాలంటే కచ్చితంగా చదువు అనే బ్రహ్మాస్త్రం ప్రతి ఒక్కరూ చేతిలో ఉండాలని ప్రభుత్వం పడుతున్న ఆరాటానికి ఇదొక నిదర్శనంగా సీఎం చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతీది చేశామంటే చేశామనే పరిస్థితి తప్ప.. చిత్తశుద్ధితో చేయాలని, పేదలకు మంచి జరగాలనే ఆలోచన ఏరోజూ జరగలేదన్నారు. పొరపాటున ఎవరైనా మిగిలిపోయి ఉంటే వారికి కచ్చితంగా మరో త్రైమాసికంలో జతచేసి సాయం అందించే కార్యక్రమం చేస్తున్నామని సీఎం చెప్పుకొచ్చారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**జయశంకర్** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని, వైద్య సిబ్బంది చిత్త శుద్ధితో, నిబద్ధతతో అప్రమత్తంగా పనిచేయాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాలు జారీ చేశారు.బుధవారం జిల్లా ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు , నెల వారి టార్గెట్ లు , అచీవ్మెంట్ లు ,ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, ప్రసవాల సంఖ్య , హాజరు , సెలవు వివరాలు వంటి తదితర అంశాల పై కలెక్టర్ సంబంధిత అధికారులతో డి.ఎం. హెచ్. ఓ ఛాంబర్లో రివ్యూ నిర్వహించారు.

ప్రభుత్వం వైద్య సేవలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ పటిష్ఠమైన చర్యలు తీసుకుందని, మెరుగైన వసతులు అందించేందుకు అవసరమైన రకాల మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తున్నదని దానికి అనుగుణంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సకాలంలో అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుత్రుల్లో ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం ధోరణి కనిపించడానికి వీలు లేదని, వైద్యుల సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని,విధులు సక్రమంగా నిర్వహించని వైద్యులు, సిబ్బంది పై కటిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి.ఎం.హెచ్.ఓ.డా. శ్రీరామ్, ప్రోగ్రాం ఆఫీసర్లు , వైద్యులు , వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

# మోబైల్ చోరీ గ్యాంగ్ సభ్యుడు అరెస్టు

**హైదరాబాద్** మొబైల్ ఫోన్స్ చోరికి కి పాల్పడుతున్న ముఠా సభ్యుడిని అరెస్ట్ చేశామని మాదాపూర్ డీసీపీ సందీప్ రావు వెల్లడించారు. నిందితుని వద్ద నుండి భారీగా మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నాం. ఆంధ్ర ప్రదేశ్ మరియు కర్ణాటక రాష్ట్రాల్లో సెల్ ఫోన్స్ చోరీ చేసి ముఠా నగరంలో అమ్ముతోంది. ఆంధ్రప్రదేశ్ ఆకివీడు ప్రాంతానికి చెందిన ఆకాష్ ,సన్నీ, వంశీ లు మొబైల్ ఫోన్లు చోరీ చేసి హైదరాబాద్ లోని అసిఫ్, ఆర్షద్ లకు అమ్ముతున్నారు.

ఆసిఫ్, ఆర్శద్ లు వాటిరి తిరిగి రామన్ జి కు విక్రయిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుండి చోరీ చేసిన మొబైల్ ఫోన్ లను నగరానికి తీసుకొని వచ్చి సాఫ్ట్ వేర్ ను మార్చి రామన్ జి విక్రయిస్తున్నాడు. పక్క సమాచారం తో రమన్ జి ను రాయదుర్గం లో అరెస్ట్ చేశాం. మిగిలిన నిందితులు పరారీలో ఉన్నారు. నిందితుడు రామన్ జి గతంలో హైదరాబాద్ ఫలక్ నుమా డిపో లో ఆర్టీసీ కండక్టర్ గా పని చేసి మానేశాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి భారీగా అప్పులు చేసాడు. నిందితుడి వద్ద నుండి కోటి 92 లక్షల విలువ చేసే 563 మొబైల్ ఫోన్ లు, హుందయ్ క్రెటా కార్, మూడు లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామని అయన వెల్లడించారు.....

# హాట్ కేకుల్లా జైలర్ టిక్కెట్ల అమ్మకాలు



సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన 'జైలర్' ఈ ఏడాది యూఎస్ బాక్సాఫీస్ దగ్గర చరిత్ర సృష్టించే దిశగా దూసుకుపోతోంది. తాజాగా అందిన సమాచారం ప్రకారం ఈ చిత్రం యూఎస్ ఏ బుకింగ్‌లకు సూపర్ రెస్పాన్స్ వస్తోంది. 1 మిలియన్ డాలర్స్ మార్క్ దిశగా దూసుకెళ్తోంది. ఈ జైలర్ చిత్రం ప్రీమియర్స్ మరి కొన్ని గంటల్లో యూఎస్ ఏ బాక్సాఫీస్ ముందు ప్రదర్శన కానుంది. ఇప్పటికే విడుదల ఈ సినిమా సాంగ్స్, ట్రైలర్ విపరీతంగా ఆకట్టుకున్నాయి. తమన్నా గ్లామర్, రజనీకాంత్ వింటేజ్ లుక్ కు మంచి రెస్పాన్స్ వచ్చాయి. ఇప్పటికే తమన్నా 'కావాలా సాంగ్' సోషల్ మీడియాలో రీల్స్, షార్ట్స్ రూపంలో ఫుల్ ట్రెండ్ అవుతోంది. అలాగే రీసెంట్ గా ట్రైలర్ రిలీజ్ తర్వాత రజనీకాంత్ గట్టి కమ్ బ్యాక్ ఇవ్వడం ఖాయమనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది.

దీంతో ఈ సినిమాకు భారీ అంచన్నాలు ఏర్పడ్డాయి. దీంతో ఈ అంచనాల నడుమ ఓవర్సీస్‌లోనూ ఈ సినిమాకు అడ్వాన్స్ బుకింగ్ భారీగా జరుగుతోంది. అమెరికా, బ్రిటన్, సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, దుబాయ్ సహా ఇతర దేశాల్లో మంచి క్రేజ్ కనిపిస్తోంది. ఈ క్రమంలోనే యూకే, అమెరికాలో ప్రీమియర్స్ కు భారీగా స్పందన లభిస్తోంది. ఒకవేళ ఈ జైలర్ చిత్రం 1 మిలియన్ డాలర్స్ మార్క్ ను అందుకుంటే.. ఈ ఏడాది యూఎస్ ఏ బాక్సాఫీస్ వద్ద ఫస్ట్ మిలియన్ డాలర్ మార్క్ అందుకున్న మొదటి ఇండియన్ ఫిల్మ్‌గా జైలర్ అవతరించనుంది. పేట, దర్బార్, అన్నాత్తే వంటి వరుస ఎ÷-లాపుల తర్వాత రజనీ నుంచి వస్తున్న చిత్రమిది.

దీంతో జైలర్ విజయం రజినీకి చాలా కీలకంగా మారింది. అందుకే రజనీ కూడా ఈ సినిమా ప్రమోషన్స్ లో జోరుగా పాల్గొంటున్నారు. ఇకపోతే ఈ జైలర్ సినిమాలో రజనీకాంత్‌తో పాటు మలయాళ మెగాస్టార్ మోహన్ లాల్, బాలీవుడ్ యాక్టర్ జాకీ ష్రాఫ్, కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్‌కుమార్, టాలీవుడ్ కమెడియన్ సునీల్, సీనియర్ నటి రమ్యకృష్ణ తదితరులు ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. సుమారు రూ. 200 కోట్ల బడ్జెట్ తో రూపొందించారని తెలిసింది.

# యాడ్ ఫిల్మ్‌లో ఎన్టీఆర్ లుక్స్ అదుర్స్



ఆర్ఆర్ఆర్ తర్వాత యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమా మొదలవ్వడానికి చాలా టైమ్ తీసుకుంది. ఆకాశమే హద్దు అన్నట్లుగా మార్చేశాయి. 'దేవర' టైటిల్‌తో పాటు వదిలిన గ్లింప్స్‌తో ఫ్యాన్స్ ఆనందానికి అవధులే లేవంటే నమ్మాలి.దేవర' సినిమా రావడానికి కాస్త టైమ్ పట్టే అవకాశం ఉండటంతో.. అభిమానులకు మాత్రం ఎన్టీఆర్ మధ్యమధ్యలో ట్రీట్ ఇస్తూనే ఉన్నాడు. రీసెంట్‌గా బాలీవుడ్ సినిమా 'వార్ 2' ఎన్టీఆర్ చేస్తున్నట్లుగా అధికారిక ప్రకటన వచ్చింది.

దీనితో పాటు ఎన్టీఆర్ చేస్తున్న యాడ్స్‌కి సంబంధించిన లుక్స్.. ఇలా ఏదో రకంగా ఎన్టీఆర్ తన ఫ్యాన్స్‌కి ట్రీట్ ఇస్తూనే ఉన్నారు. తాజాగా యంగ్ టైగర్ ఓ యాడ్ షూట్ లో పాల్గొన్నారు. ఈ షూట్‌కు సంబంధించి ఎన్టీఆర్ హెయిర్ స్టైలిస్ట్ అలీమ్ హకీమ్ ఓ పిక్‌ని సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. ఈ పిక్‌లో తారక్‌ని చూసిన వారంతా.. 'కిర్రాక్‌గా ఉన్నాడు..

లుక్ అదిరిపోయింది. ఏమున్నాడ్రా బాబు..' అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతకు ముందు తారక్ లీషియస్, యాపీ ఫిజ్, మెక్ డొనాల్డ్స్ వంటి యాడ్స్ కోసం చేసిన షూట్ ఫిక్స్ వైరల్ కాగా.. ఇప్పుడీ షూట్ ఏ బ్రాండ్ కోసం అనేది తెలియలేదు కానీ.. ఇందులో మాత్రం చాలా స్టైలిష్‌గా ఎన్టీఆర్ కనిపిస్తున్నారు.


హెయిర్ స్టైలిస్ట్ అలీమ్ హకీమ్ ఆయనని అలా తయారు చేశారు. గుబురు గడ్డం, కళ్ళకి గ్లాసెస్‌తో ఎన్టీఆర్ కూర్చున్న తీరు చూస్తుంటే.. టైగర్ (÷ుతిణ౹స) తీక్షణంగా చూస్తున్నట్లుగా అనిపిస్తోంది. మొత్తంగా అయితే.. ఎన్టీఆర్ ఈ లుక్‌తో కిల్ చేశాడని చెప్పొచ్చు. ప్రస్తుతం ఈ పిక్ సోషల్ మాధ్యమాలలో వైరల్‌గా అవుతోంది.



## టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్

# హీరోయిన్ శ్రీలీల

టాలీవుడ్ లో ప్రస్తుతం బిజీ హీరోయిన్ ఎవరు అంటే ముందుగా వినిపించేది శ్రీలీల పేరే. చాలా మంది హీరోలు తమ సినిమాలు ప్రకటిస్తున్నారు. అయితే, అన్ని సినిమాల్లోనూ కామన్ గా వినిపిస్తున్న పేరు మాత్రం శ్రీలీల. అందరు హీరోలు తమ పక్కన హీరోయిన్ గా శ్రీలీలే ఉండాలని అనుకుంటున్నారు. అందుకే, స్టార్ హీరోల దగ్గర నుంచి చిన్న హీరోల వరకు అన్ని సినిమాల్లోనూ ఆమె నటిస్తోంది. ఆమె చేతిలో దాదాపు ఇప్పుడు పదికి పైగా సినిమాలు ఉండటం విశేషం. అందరూ హీరోలు తమ సినిమాల్లో శ్రీలీలే ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో, ఆమె తన బిజీ షెడ్యూల్ తో అన్ని సినిమాల్లోనూ నటిస్తూ, అదరగొడుతోంది. కేవలం శ్రీలల కాల్షీట్స్ కారణంగానే ఆలస్యమౌతున్న సినిమాలు కూడా ఉన్నాయి. దీనిని బట్టి ఆమె డిమాండ్ ఎలా ఉందో స్పెషల్ గా చెప్పక్కర్లేదు. అయితే, ఆమెకు అంత క్రేజ్ ఉండటానికి ఆమె డ్యాన్స్ కూడా ఒక కారణం అని చెప్పొచ్చు. శ్రీలీల డ్యాన్స్ కి విపరీతమైన క్రేజ్ ఉంది. ఎంత కష్టమైన స్టెప్ అయినా, సులభంగా వేసేస్తుంది. ఆమెతో కలిసి డ్యాన్స్ వేయడం అంత సులభం కాదు. అయితే, డ్యాన్స్ వచ్చినవారితోనే వేస్తేనే కదా మజా వచ్చేది అందుకే, చాలా మంది హీరోలు శ్రీలలతో ఒక్క స్టెప్ అయినా వేయాలని అనుకుంటున్నారు. ఇదిలా ఉండగా, శ్రీలీల ప్రస్తుతం నితిన్ తో కలిసి ఎక్స్ ట్రా మూవీలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీని నితిన్ తన సొంత బ్యానర్ లో తెరకెక్కిస్తున్నారు. వక్కంతం వంశీ దర్శకత్వం వహిస్తున్నారు. కాగా, ఈ మూవీ నుంచి తాజాగా ఓ పాటను విడుదల చేశారు. భారీ బ్జడెట్ తో నిర్మితమవుతున్న ఈ సినిమా నుంచి తాజాగా 'డేంజర్ పిల్లా పిల్లా' అనే ఫుల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. కాగా ఈ మూవీలో ఈ పాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పుడు ఈ సాంగ్ ని ప్రమోట్ చేయడానికి శ్రీలీల, శేఖర్ మాస్టర్ ముందుకు వచ్చారు. ఈ పాటను సూపర్ గా ఎవరైనా రీల్స్ చేయండి అంటూ ఆఫర్ ఇచ్చారు. ఈ సాంగ్ రీల్ సూపర్ గా చేస్తే, ఆ వీడియోని ఆదిత్య మ్యూజిక్ అఫీషియల్ లో షేర్ చేస్తామని చెప్పారు




# మహేశ్ బాబుకు బర్త్‌డే విషెష్

## గుంటూరు కారం నుంచి పోస్టర్ రిలీజ్

సూపర్ స్టార్ మహేష్ బర్త్ డే సందర్భంగా ఆయన నటిస్తున్న గుంటూరు కారం సినిమా నుంచి ఒక క్రేజీ పోస్టర్ రిలీజ్ చేశారు. అంతేకాదు ఈ పోస్టర్ తో పాటు రిలీజ్ డేట్ ని కూడా మరోసారి కన్ఫర్మ్ చేశారు. త్రివిక్రమ్ దర్శకత్వంలో ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఇక మహేష్ 1975 ఆగష్టు 9న మహేష్ మద్రాసులో జన్మించారు. మహేష్ పుట్టిన నాటికే సూపర్ స్టార్ కృష్ణ 100 సినిమాలకు పైగా చేశారు. ఇక మహేష్ ఆరేళ్ల వయసులోనే కెమెరా ముందు నటించాడు. అన్న రమేష్ తో కలిసి నీడ సినిమాలో నటించారు. దాసరి నారాయణరావు డైరెక్ట్ చేసిన ఈ సినిమాలో మహేష్ కి తెలియకుండా ఆయన్ను నటింపచేశారు. అలా మహేష్ తెరంగేట్రం ఆయన ప్రమేయం లేకుండానే అయిపోయింది. నీడ తర్వాత కృష్ణ నటించిన పోరాటం సినిమాలో కూడా మహేష్ చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించారు. సమ్మర్ హాలీడేస్ రాగానే షూటింగ్స్ లో పాల్గొనే మహేష్ అలా సమ్మర్ సెలవుల్లోనే గూఢచారి 117, ముగ్గురు కొడుకులు, కొడుకు దిద్దిన కాపురం, బజార్ రౌడీ సినిమాలు చేశాడు. తొలుత సినిమాలపై ఆసక్తి చూపించగా రాజకుమారుడుతో మహేష్ ని హీరోగా ఇంట్రడ్యూస్ చేశారు సూపర్ స్టార్ కృష్ణ. మహేష్ బాబు ఇప్పటివరకు ఒక రీమేక్ సినిమాను కూడా చేయలేదు. దాదాపు టాలీవుడ్ లో ఇలా రీమేక్ చేయని హీరో ఆయన ఒక్కరే అని చెప్పొచ్చు. ఇక హీరోగానే కాదు నిర్మాతగా కూడా తన టేస్ట్ చూపిస్తున్నారు మహేష్. అడివి శేష్ తో మేజర్ సినిమా నిర్మించి హిట్ అందుకున్నారు. సూపర్ స్టార్ కృష్ణ 350కి పైగా సినిమాలు చేయగా ఆయన బెస్ట్ యాక్టర్ గా ఒక్క నంది అవార్డ్ కూడా అందుకోలేదు. కానీ మహేష్ మాత్రం నటించిన 27 సినిమాల్లోనే 8 నందిలను అందుకున్నారు. మహేష్ నటించిన రాజకుమారుడు, నిజం, అతడు, దూకుడు, శ్రీమంతుడు, మురారి, టక్కరి దొంగ, అర్జున్ సినిమాలకు నంది అవార్డ్ అందుకున్నారు. ఇక సూపర్ స్టార్ కృష్ణ నటించిన సినిమాల్లో రెండు మాత్రమే జూబ్లీ ఆడాయి. కానీ మహేష్ కెరీర్ లో నాలుగు సినిమాలు సిల్వర్ జూబ్లీ జరుపుకున్నాయి. మహేష్ నటించిన మురారి, ఒక్కడు, అతడు, పోకిరి సినిమాలు సిల్వర్ జూబ్లీ ఆడాయి.

## 'పెద్ద కాపు-1' చివరి పాట

# పొల్లాచ్చిలో చిత్రీకరణ

సెన్సిబుల్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో విరాట్ కర్ణ హీరోగా సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ 'అఖండ'ను అందించిన ద్వారకా క్రియేషన్స్ మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మిస్తున్న న్యూ ఏజ్ పొలిటికల్ డ్రామా 'పెద్ద కాపు-1'. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్, ఫస్ట్ సింగల్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రంలోని చివరి పాట చిత్రీకరణ ఈ రోజు నుంచి పొల్లాచ్చిలో జరుగుతోంది. లీడ్ పెయిర్ పై గ్రాండ్ గా చిత్రీకరిస్తున్న ఈ పాటకు రాజు సుందరం కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ పాట చిత్రంలో ప్రత్యేకంగా నిలవనుంది.

ఈ పాటతో సినిమా షూటింగ్ పూర్తవుతుంది. అణచివేత, ఘర్షణల నేపథ్యంలో సాగే సినిమా ఇది. టీజర్‌లో శ్రీకాంత్ అడ్డాల కథ-కథనాన్ని మునుపెన్నడూ చేయని విధంగా చాలా కొత్తగా ప్రజంట్ చేశారు. టీజర్ అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందింది. మిక్కీ జే మేయర్ స్కోర్ చేసిన ఫస్ట్ సింగల్ 'చనువుగా చూసిన' పాట సోల్‌ఫుల్ మెలోడీ ఆఫ్ ది సీజన్ గా చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. హీరో విరాట్ కర్ణ ప్రమోషనల్ కంటెంట్ తో ఆకట్టుకుంటున్నారు. తొలి సినిమా అయినప్ప టికీ ఎంతో అనుభవం వున్న నటుడిలా ఇంటెన్స్ రోల్ లో చాలా సహజంగా కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు .ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి పని చేస్తున్నారు.

ఛోటా కె నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్. ప్రముఖ యాక్షన్ దర్శకుడు పీటర్ హెయిన్స్ యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. మిర్యాల సత్యనారాయణ రెడ్డి సమర్పిస్తున్నారు. నటీనటులు: విరాట్ కర్ణ, ప్రగతి శ్రీవాస్తవ, రావు రమేష్, నాగ బాబు, తనికెళ్ల భరణి, బ్రిగడ సాగ, రాజీవ్ కనకాల, అనసూయ, ఈశ్వరి రావు, నరేన్ తదితరులు.



# ఐలాలో అవినీతి రాజ్యం

- పరిశ్రమల భూములలో అక్రమ వ్యాపారాలు
- లంచాలతో సరిపెడుతున్న ఐలా అధికారులు
- అవినీతి అధికారుల సిబ్బందిపై చర్యలు ఏవి.?
- కమిషనర్ దృష్టికి వెళ్లిన చర్యలు శూన్యమేనా.?
- కోట్లకు పడగలెత్తుతున్న ఐలా అధికారులు
- ఐలా అధికారుల ఆస్తులపై ఏసీబీ దాడులు చేపించాలి
- ఐలా లో తిమింగలాలుగా మారిన కొంతమంది అవినీతి అధికారులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టి ఎస్ ఐఐ సి)ఐలాలో అక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఐలా అధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ పరిశ్రమలు ఏర్పడవలసిన స్థలాలలో వ్యాపారాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎవరైనా ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకుంటున్నాం, నోటీసులు ఇచ్చాం, వారు స్పందించడం లేదు, హాస్పటల్లో ఉన్నారు, అంటూ కుంటి సాకులు చెబుతున్నారు ఐలా అధికారులు. ప్రధానంగా లంచాలు




తీసుకొని పరిశ్రామిక భూములలో వ్యాపార స్థలాలగా మారుస్తూ కోట్లు గడిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదే కాకుండా కొంతమంది అధికారులు ఏకంగా అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి ఆస్తిలో వాటాలు సైతం ఏర్పాటు చేసుకున్న సంఘటనలు కోకోలలు. ఉప్పల్ పారిశ్రామిక వాడాలో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి. ఇక్కడ ఐలా కార్యాలయంలో అవినీతి రాజమేలుతోంది. అధికారులు సిబ్బంది ఏకమై ఐలా నిబంధనలను తుంగలో తొక్కిస్తున్నారు. ఐలా స్థలంలో రహదారిపై ఎలాంటి




అనుమతులు లేకుండా షట్టర్లు వేసి వ్యాపారం చేస్తుంటే స్థానికులు ఫిర్యాదు చేశారు. ఇంకేముంది అధికారులకు కాసుల పంట పండింది. చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు చేస్తే అక్కడ ఉండే ఐలా అధికారులు సెటిల్మెంట్లు చేసుకొని నోటీసులు ఇచ్చాం, చర్యలు తీసుకుంటాం, మా దృష్టిలో ఉంది, ఉన్నంత అధికారులకు చెప్పాం అంటూ కాలయాపన చేస్తున్నారు కానీ ఎన్ని నోటీసులు ఇచ్చారో.? ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మాత్రం సమాధానం చెప్పలేకపోతున్నారు. ఇక్కడ ఉన్న అవినీతి అధికారులు డ్యూటీ చేస్తున్నందుకు ప్రభుత్వం ఇచ్చే జీతాల కంటే అక్రమార్కులు ఇచ్చే లంచాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు ఐలా అధికారులు.

కిందిస్థాయి ఉద్యోగం నుండి కమిషనర్ స్థాయి వరకు అక్రమాలను ప్రోత్సహిస్తున్నారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరణ కోసం ఉప్పల్ ఐలా అధికారులకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎత్తకపోవడం కొసమెరుపు.

## పరిశ్రమలు అంటూ అనుమతులు, నిర్వహించేది వ్యాపారాలు..

తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టి ఎస్ ఐఐ సి)ఐలాలో కొందరు అక్రమార్కులు పరిశ్రమలు నిర్వహిస్తున్నామని అనుమతులు తీసుకొని వాటిలో వ్యాపారం నిర్వహిస్తున్నారు. స్థానిక రాజకీయ నాయకుల, ప్రజాప్రతినిధుల అండదండలతో ఉప్పల్ ఐలా పరిధిలో శ్రీ చైతన్య కళాశాల నిర్వహించడం, పక్కనే దుకాణాలు నిర్వహించడంతోపాటు నాచారం పారిశ్రామిక వాడల్లో పలు స్కూలు, ఏకంగా బాబా ఫంక్షన్ హాల్, హెూటల్లు నిర్వహిస్తున్న స్థానిక ఐలా అధికారులు నోటీసులు ఇచ్చి వాటిని వెంటనే ఖాళీ చేయించాల్సిన బాధ్యత మరిచిపోయి. వాళ్లతో చేతులు కలిపి మామూళ్లు తీసుకొని వదిలేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా పరిశ్రమలు ఏర్పాటు కావలసిన స్థలాలలో అధికారుల అవినీతి అక్రమాలతో వ్యాపార స్థలాలుగా మారుతున్నాయి. ఇప్పటికైనా తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి, చైర్మన్, కమిషనర్ స్పందించి ఐలా పరిధిలో నిర్వహించే అక్రమ వ్యాపారాలను తొలగించి ఐలా నియమ నిబంధనలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# దమ్మాయిగూడలో అక్రమ సెల్లార్ నిర్మాణాలు

- అక్రమ సెల్లార్, అంతస్తులతో లక్షల్లో వసూళ్లు.?
- పట్టించుకోని కమిషనర్ రాజ మల్లయ్య టౌన్ ప్లానింగ్ అధికారులు
- స్థానిక ప్రజా ప్రతినిధుల కనుసైగల్లోనే అక్రమ నిర్మాణాలు



**దమ్మాయిగూడ( ప్రశ్న న్యూస్)** దమ్మాయిగూడ మున్సిపల్ ప్రగతి నగర్ కాలనీలో కమాన్ దగ్గర అక్రమంగా సెల్లార్ తీసి కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపడుతున్న స్పందించని టౌన్



ప్లానింగ్ అధికారులు.దమ్మాయిగూడ మున్సిపల్ లో సెల్లార్ ల నిర్మాణానికి అనుమతులు లేవు అయినా అధికారులు కమిషనర్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీ అనుమతులు లేకుండా నిబంధనలను తుంగలో తొక్కి యథేచ్ఛగా అక్రమంగా కట్టడాలు జరుపుతున్న అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించడం పలు విమర్శలకు తావునిస్తుంది. తక్షణమే ఇటువంటి అక్రమ కట్టడాలు నిర్మాణలపై చర్యలు తీసుకోవాలని అధికారులను స్థానిక ప్రజలు కోరుతున్నారు.ప్రధాన రహదారిలో సెల్లార్ల నిర్మాణాలు జరుగుతున్నా కమిషనర్ చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘించే వారిపై నోటీసులు జారీ చేయడమే కాకుండా వెంటనే కూల్చివేతలు చేయాలని అవసరమైతే నిబంధనను ఉల్లంఘించినందుకు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఉన్నతాధికారులు జారీ చేసిన హెచ్చరికలను సైతం బేఖాతరు చేస్తున్నారు అక్రమ నిర్మాణదారులు. దమ్మాయిగూడ మున్సిపల్ ప్రగతి నగర్ కాలనీలో ప్రగతి నగర్ కమాన్ దగ్గర అక్రమంగా సెల్లార్ తీసి కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణాలు నిర్మిస్తున్న అధికారుల కళ్ళకు కనపడకపోవడం నిఘా లోపం, అవినీతి, పర్యవేక్షణ లేమి కారణంగా అక్రమ సెల్లార్ల నిర్మాణాలు పెట్రేగిపోతున్నాయి. కింది స్థాయి సిబ్బందే ముడుపులు తీసుకుని అక్రమంగా సెల్లార్ల నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలు నాకు వర్తించవు అన్నట్టుగా దమ్మాయిగూడమున్సిపల్ పరిధిలో అక్రమ భవన నిర్మాణాలు రహదారిపై వెలుస్తున్న కూడా నిబంధనలకు విరుద్ధంగా యధేచ్ఛగా సెల్లార్ నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారుల కంటి తుడుపు చర్యల వల్ల భారీ సంఖ్యలో తక్కువ స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇలాంటి అక్రమ భవన నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# టీటీడీ చైర్మన్‌గా భూమన కరుణాకర్ రెడ్డి

- సీఎంని కలిసిన భూమన కరుణాకర్ రెడ్డి ఆయన తనయుడు భూమన అభినయ్ రెడ్డి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసిన టీటీడీ నూతన ఛైర్మన్ గా నియమితులైన భూమన కరుణాకర్ రెడ్డిటీటీడీ ఛైర్మన్‌గా తనకు అవకాశం కల్పించిన సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన భూమన కరుణాకర్ రెడ్డి. నేడు ఉదయం తిరుమలలో టీటీడీ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టనున్న భూమన కరుణాకర్ రెడ్డి.ఈ సందర్భంగా సీఎంని కలిసిన ఆయన తనయుడు భూమన అభినయ్ రెడ్డి.

# ఏపీ ప్రభుత్వ ప్రధాన సలహాదారుడితో ఎడిటర్ విజయ్

- అనంతరం టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని కలిసిన వెంపటి విజయ్
- మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజా ప్రశ్న దినపత్రిక ఎడిటర్





**తాడేపల్లి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా ప్రశ్న దినపత్రిక ఎడిటర్ పర్యటించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఏపీ ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీసులో ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిశారు. చాలా రోజుల తర్వాత మర్యాదపూర్వకంగా సజ్జలను కలిసినట్లు విజయ్ తెలిపారు. అనంతరం టీటీడీ ప్రస్తుత ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డితోనూ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అనంతరం టీటీడీ సారథిగా సుబ్బారెడ్డి మెరుగైన సేవలు అందించారని విజయ్ కొనియాడారు. రెండు సార్లు తితిదే అధిపతిగా శ్రీవారి సన్నిధిలో కోట్లోది భక్తులకు నాణ్యమైన దర్శన ఏర్పాట్లు కల్పించారన్నారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మజ్లిస్ మధ్యవర్తిత్వం

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆరోపణ




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్ సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీ ఒక్కటేనని స్పష్టమైందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. ఆ రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందన్నారు. రెండు పార్టీల మధ్య మజ్లిస్ పార్టీ మధ్యవర్తిత్వం నెరపుతోందన్నారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వస్తుందని, బీఆర్ఎస్ అప్పుడు కీలక భాగస్వామిగా మారుతుందని తెలంగాణ మంత్రి కేటీఆర్ అన్నారని, కానీ ఆయనవి పగటి కలలే అని ఎద్దేవా చేశారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే మూడోసారి అధికారంలోకి వస్తుందన్నారు. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని, కాబట్టి కాంగ్రెస్‌కు ఓటు వేసినా బీఆర్ఎస్‌కు ఓటు వేసినట్లే అన్నారు. మణిపూర్‌లో భరతమాతను హత్య చేశారని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించడం దుర్మార్గమన్నారు. చర్చ సందర్భంగా మూడు పార్టీలు ఒక్కటేనని తేలిపోయిందన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588